ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 9 : సంచిక 7 | విజయవాడ, జులై 7, 1968 ఆదివారం | 8 పేజీలు : 15 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఉ.పై.	పోస్టు ద్వారా ఉ.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 331 విజయవాడ-2.

మొట్టమొదటి భారతీయ జలాంతర్గామి విశాఖరాక

నౌకాస్థావర ముఖద్వారంలో ప్రవేశిస్తుండగా ఐ. ఎన్. ఎస్. "కాల్వరీ"కి ఘనస్వాగతం

"సువ్వెందుకురా, పట్టభద్రుల్తో తిరుగుతావ్? ఓటూ లేదు పాడూలేదు. మూడు పార్టు లుండిపోయాయ్!"

లోకంతీరు

మన నౌకా దళంలో సబ్మెరీన్ విభాగం అవతరణకు నాంది

విశాఖపట్నం, జులై 6—

ఐ. ఎన్. ఎస్. "కల్వరి" రాకతో నేడు భారత నౌకాదళంలో జలాంతర్గామి విభాగం ఏర్పడింది మన నౌకాదళం కొనుగోలు చేసిన జలాంతర్గాములలో ఇది మొట్టమొదటిది.

ఐ.ఎన్.ఎస్. "కల్వరి" వెంటరాగా ఐ. ఎన్. ఎస్. "కల్వరి" నేటి ఉదయం అరు గంటలకు విశాఖపట్నం నౌకాదళ స్థావర జలాలలో ప్రవేశించింది.

నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎ. కె. చటర్జీ, పశ్చిమ ప్రాంత నౌకాదళం ఫ్లాగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ ఎస్. ఎన్. కోహ్లీ తూర్పుతీరం అధికారి రియర్ అడ్మిరల్ కె. ఆర్. నాయర్ "కల్వరి"కి దానిలోని 70 మంది భారతీయ నౌకాసిబ్బందికి స్వాగత మిచ్చారు.

"కల్వరి" నౌకా స్థావరంలో ప్రవేశించడంతో అనేక మంది నౌకా దళం సిబ్బంది ఆనందోత్సాహాలతో దానికి స్వాగత మిచ్చారు.

"కల్వరి" నౌకా విన్యాసాలలో పాల్గొని గుడ్‌హోప్ అగ్రం చుట్టివచ్చింది.

విశాఖపట్నంలో జలాంతర్గామి స్థావరాన్ని నిర్మిస్తున్నందున. "కల్వరి" ఇక్కడకు రావడానికి పెద్ద ప్రాముఖ్యం ఏర్పడింది జలాంతర్గామి సమూహ స్థావరాన్ని నిర్మించాడు. అసలు స్థావరం నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుంది.

దేశంలోనే పెద్దదైన నౌకా నిర్మాణ కేంద్రం పని చురుకుగా సాగుతున్నది.

ఇండియా రష్యా నుంచి తీసుకొంటున్న జలాంతర్గాములలో ఐ. ఎన్. ఎస్. "కల్వరి" మొట్టమొదటిది. జలాంతర్గాములను నడపడంలో భారతీయ నౌకాదళం సిబ్బందికి రష్యాలో శిక్షణ నిస్తున్నారు.

అడ్మిరల్ చటర్జీ ఇతర అధికారులతో పాటు జలాంతర్గామిలోనికి వెళ్ళి, దానిని నడిపే అధికారులను, సిబ్బందిని పరామర్శించారు.

వాషింగ్టన్, హానోయ్ ప్రతినిధులతో చర్చలకు ఉథాంట్ పారిస్ రాక

పారిస్, జులై 6—

వియత్నాం శాంతి సంధానలలో పాల్గొంటున్న అమెరికన్, ఉత్తర వియత్నాం ప్రతినిధులతోను, ఫ్రెంచి విదేశాంగ మంత్రి మైఖేల్ డెబ్రేతోను చర్చలు జరపడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడకు వచ్చారు

ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గ సభ్యులను ఉథాంట్ కలుసుకొనగలరని హానోయ్ ప్రతినిధి చెప్పారు కాని ఎవరిని కలుసుకొనేది, ఈ సమావేశం ఎప్పుడు జరిగేదీ విస్పష్టంగా పేర్కొనలేదు.

ప్రస్తుతం ప్రాక్పశ్చిమ రాజ్యాల రాజధానులలో పర్యటిస్తున్న ఉథాంట్ నేటి రాత్రి తిరిగి జినీవా చేరవలసివున్నది.

ఉథాంట్ ఇక్కడకువచ్చేవరకు ఆయన అమెరికా, హానోయ్ ప్రతినిధివర్గ సభ్యులను కలుసుకొనగలరన్న ప్రకటన వెలువడలేదు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి డెబ్రేతో ఉథాంట్ వియత్నాం, పశ్చిమఆసియాసమస్యలను గురించి చర్చించగలరని అనుకుంటున్నారు.

రద్దు అయిన రైళ్ల వివరాలు

హైదరాబాద్, జులై 6—

హైదరాబాద్ - విజయవాడ ప్యాసింజర్ రైళ్ళను, హైదరాబాద్-భాజీపేట (332) రైళ్లను, భాజీపేట-విజయవాడ రైళ్ళను భాజీపేట-వార్ధా రద్దు చేశారు.

పూరి ప్యాసింజరు రైళ్ళు అన్నిస్టేషన్‌ల లోను ఆగుతాయి.

భాజీపేట నుంచి అందిన పోలీస్ సమాచారాన్ని బట్టి ఫైర్‌మన్ ఒకరు 48 గంటల నిరశన దీక్ష ప్రారంభించినట్టు, 204 మంది పనికి హాజరు కాలేదని, అందులో 47 మంది జబ్బు చేసినట్టు సెలవు పెట్టినట్టు తెలుస్తున్నది.

టోక్యో, జులై 6—నిన్నరాత్రి సుమారు అరనిముషంసేపు ఉత్తర జపాన్‌లో భూమి స్వల్పంగా కంపించింది.

ఈ వారంలో భూమి కంపించడం ఇది మూడవసారి.

సోవియెట్ నౌకాదళం

నేడే ప్రప్రథమంగా కొలంబో రాక

కొలంబో, జులై 6— సోవియెట్ నౌకదళానికి చెందిన నౌకలు ప్రప్రథమంగా రేపు ఇక్కడకు రానున్నాయి.

ఈ దళంలో ఒక క్రూయిజర్. జలాంతరాలను వెంబడించే నౌక, టాంకర్ వుంటాయి.

అమెరికన్ నౌక కెప్టెన్ ఆత్మహత్య

కలకత్తా, జులై 6— ప్రస్తుతం కిడ్డర్‌పూర్ డాక్‌లో వున్న ఒక కెప్టెన్ తన గదిలో ఉరి తీసుకొని వుండగా విన్న తెల్లవారు ఊయిన కనుగొన్నారు.

విలియం హార్డింగ్స్ అను పేరుగల ఈ అమెరికన్ కెప్టెన్ వయస్సు 35 సంవత్సరాలు. శవాన్ని శవ పరీక్ష నిమిత్తం పంపారు.

అసెంబ్లీ ఆవరణలో బార్

శాసన సభ్యుని సూచన

హైదరాబాద్, జులై 6— అసెంబ్లీ ఆవరణలో ఒక "బార్" (పానశాల)ను నెలకొల్పాలని పి. డి. పి. కి చెందిన శాసన సభ్యుడు శ్రీ బి. పాపిరెడ్డి నేడు ప్రభుత్వాన్ని కోరారు.

తన కోర్కెకు సమర్థనగా ఆయన చర్చిల్ ఉదంతాన్ని ఉదహరించారు.

చర్చిల్ తన అత్యుత్తమ ఉపన్యాసం ఒకదాన్ని బార్‌నుంచి బయటికి రాగానే చేశారు.

మంత్రులు, శాసనసభ్యుల జీతాలను హెచ్చింపడానికి ప్రవేశపెట్టబడిన ఒక బిల్లుపై ప్రసంగిస్తూ హెచ్చింపు అంచెల వర్తనలో జరిగాలని ఆయన సూచించారు. శాసన సభ్యులను మూడు విభాగాలుగా విభజించాలని ఆయన సూచన. ఆ మూడువిభాగాలు ఇవి: అవివాహితులు, వివాహితులు, వివాహితులై పిల్లా జెల్లా కలిగినవారు.

జీతాలను పెంచడం ఇదులు సభ్యులకు రవీసపు సౌకర్యాలను సమకూర్చాలని ప్రతిపక్ష సభ్యులు పెక్కుమంది చేసిన సూచనను ప్రస్తావించి, శ్రీ పాపిరెడ్డి మరొక సూచన చేయడంతో శాసన సభ సభ్యులతో హాడులెగింది.

ఆ సూచన ఇది: "ఎక్సయిజు అధికారులు స్మగ్లర్ల త్రింక్స్ స్వాధీనం చేసుకుని అమ్ముతున్నారు. ఇప్పుడు సరుకంతా మంత్రుల కన్ సంపర్కంతో చాలదం లేనట్టున్నది. దానిలో మాకు కొంతకోటా ఎలాట్ చేయిస్తే బాగుంటుంది."

మంత్రులు, శాసన సభ్యుల జీతాల హెచ్చింపు బిల్లు

వాద ప్రతివాదాల మధ్య ఆమోదం

సంవత్సరానికి అదనంగా 4 లక్షల 54 వేల ఖర్చు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 4—

మంత్రులు, శాసనసభ్యుల జీతభత్యాలను పెంచడానికి అవకాశం కల్పించే ఒక బిల్లును నేడు శాసనసభ తీవ్ర వాద ప్రతివాదాల మధ్య ఆమోదించింది.

ఈ బిల్లును ఆమోదించడానికి ప్రతిపక్షానికి చెందిన వివిధ రాజకీయ పక్షాలు తీవ్ర ప్రతిఘటనను వ్యక్తంచేయగా కాంగ్రెసు సభ్యులు అంతే ఉద్వేగంతో బిల్లును సమర్థించారు.

ముఖ్యమంత్రి తరపున ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు బిల్లును ప్రవేశపెట్టారు.

ఈ బిల్లు అందరి సమ్మతిని పొందిన మీదటనే రూపొందించడం జరిగిందని, ప్రతిపక్షాలవారి విమర్శకొరకు విమర్శించి చేసిన పనేనని శ్రీ నరసింహారావు వక్కాణించారు.

అసలు దేశంమొత్తంమీద ఇక్కడ చెల్లించేది తక్కువ. అందువల్ల ఈ హెచ్చింపు వలన మధ్యేమార్గం కుదిరిందని అని ఆయన సమర్థించారు.

జీతాలను పెంచేకన్న వివిధ సౌకర్యాలను పెంచడం మంచిదని కొందరు సభ్యులు చేసిన సూచనను వాంఛనీయం కాదు, ఆచరణాత్మకమూ కాదని శ్రీ నరసింహారావు తిరస్కరించారు.

ఈ బిల్లును గవర్నర్ ఆమోదిస్తే ప్రతి సభ్యునికి ప్రస్తుతం నెలనరికివస్తున్న 250 రూపాయలు కాకుండా అదనంగా పంచ రూపాయలు వస్తాయి.

మంత్రుల ప్రయాణాలకు గాను పద్దే భత్యంతోబాటు ఆదాయం, తదితర సమ్ములకు అదనంగా రెండు వందలు పెరుగుతుంది.

ఏ మంత్రికైనా స్వంత ఇల్లుపుండి అందులోనే వుంటుంటే ఆయనకు ప్రస్తుతం ఇంటి అద్దె భత్యంక్రింద లభిస్తున్న 250 రూపాయల మొత్తం అయిదువందలకు పెరుగుతుంది.

ఇంటి అద్దె తదితర భత్యాల హెచ్చింపు శాసనసభ స్పీకర్‌కు, శాసనమండలి అధ్యక్షునికి కూడా వర్తిస్తుంది.

ఈ హెచ్చింపువల్ల ప్రభుత్వానికి అదనంగా సంవత్సరానికి నాలుగు లక్షల 54 వేలు ఖర్చు అవుతుంది.

(మిగతా 2 వ పేజీలో)

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం

జినీవాలో జరగనున్న మహాసభలో ఒక యంత్రాంగాన్ని ఏర్పాటుచేయగలరట

న్యూఢిల్లీ, జులై 6—

జినీవాలో ఆగస్టులో జరుగనున్న అలీన రాజ్యాల సభలో అణ్వాయుధ భద్రతకు సంబంధించిన రాజకీయ సమస్యలను గురించి చర్చించనున్నట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించేందుకు ఒక యంత్రాంగాన్ని కూడా రూపొందించవచ్చునని ఆ ప్రసారంలో పేర్కొన్నారు.

ఆ మహాసభలో పాకిస్తాన్ ప్రముఖ పాత్ర నిర్వహించగలదని ఆశిస్తున్నట్టు తమ దౌత్య విలేకరి చెప్పినట్టు ఆ రేడియో పేర్కొన్నది.

మూడు అణ్వాయుధ రాజ్యాలు ఇచ్చిన హామీని భద్రతాసంఘం ఆమోదించిన దృష్ట్యా ఈ మహా సభకు అధిక ప్రాధాన్యం కలదని ఆ రేడియో పేర్కొన్నది.

జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా ఈ మహాసభ జరుగుతున్నది.

ఈ మహాసభకు హాజరు కావలసిందిగా అణ్వాయుధ రాజ్యాలను, అణ్వాయుధ రహిత రాజ్యాలను సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఆహ్వానించారు.

పీకింగ్‌కు కూడా ఇట్టి ఆహ్వానాన్ని ఉథాంట్ పంపారని, తమకు సమితితో సంబంధాలు లేవని పేర్కొంటూ దాన్ని చైనా త్రోసిపుచ్చింది.

చైనాకు పాకిస్తాన్ ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, జులై 6—చైనా సహాయంతో పశ్చిమపాకిస్తాన్‌లోని తక్షశిల సమీపంలో నిర్మించవలసిన మెకానికల్ భారీ కర్మాగారానికి యంత్రాల సప్లయికి సంబంధించిన ఒక ఒప్పందంపై సంతకాలు చేయడానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గం నేడు పీకింగ్ వెళ్ళనున్నది.

ఈ ప్రతినిధివర్గం చైనాలో రెండు వారాలపాటు వుంటుందని, ఈ కాలంలో వీరు ఆ దేశంలోని కొన్ని ఇంజినీరింగ్ సంస్థలను సందర్శిస్తారని పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

అసెంబ్లీలో ఛలోక్తులు

హైదరాబాద్, జులై 6—శ్రీ సి. వి. రావు: చక్కెరపై సెంట్రల్ కంట్రోల్ ఎత్తివేయడం సగం పాతివ్రత్యంలాగా కనిపిస్తుంది.

శ్రీ తిమ్మారెడ్డి వ్యవహారం

స్పీకర్ రూలింగ్ సోమవారంనాటికి వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6— శ్రీ తిమ్మారెడ్డి వ్యవహారం గురించి వాయిదా తీర్మానాలపై స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి తన రూలింగ్‌ను నేడు కూడ సోమవారంనాటికి వాయిదా వేశారు.

తొలుత సిహెచ్. రాజేశ్వరరావు, రాష్ట్రంలో ఉత్సుకతనురగిలించే ఈఅంశం ముఖ్యమైందని, సహజంగా ఈ విషయంపై శాసనసభ నిర్ణయం ఎలావుంటుందో తెలుసుకోవాలన్న ఉత్సాహం అందరికీ వుంటుందని అన్నారు.

వాయిదా తీర్మానం సామాంజస్యంపైగాని లేక ఏ ఇతర రూపంలోను చర్చలు చేయకుండా హరిజనులకు సంబంధించినంత వరకు ఈ అంశాన్ని చర్చించవచ్చునేమో తాను పరిశీలించ వున్నట్టు శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

దేశంలో ఎలక్ట్రానిక్ కంప్యూటర్లు

ప్రయివేట్ రంగంలో 13 ప్రభుత్వ రంగంలో 18

న్యూఢిల్లీ, జులై 6— ఇంత వరకు ప్రభుత్వ రంగంలో 18, ప్రయివేట్ రంగంలో 13 ఎలక్ట్రానిక్ కంప్యూటర్లు స్థాపించినట్టు, అయితే ఇలా వీర్పరచడం ఏ మాత్రం ఉద్యోగుల రిట్రెంచ్‌మెంటుకు దారి తీయలేదని కేంద్ర కార్యక మంత్రిత్వశాఖ ప్రకటించింది.

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుని ప్రసంగం

లీగల్ నోటీసు ఇచ్చిన న్యాయవాదిపై హక్కుల తీర్మానం చర్చ లేకుండా కమిటీకి నివేదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 6—

శాసనసభలో గత మార్చి 18 వ తేదీన చేసిన ఒక ప్రసంగానికి సంబంధించి లీగల్ నోటీసు ఇచ్చిన ఒక అడ్వకేట్ శ్రీ ఎం. గోపాలాచారిపై, శ్రీ బి. రత్నసభాపతి నోటీసు ఇచ్చిన సభా హక్కుల తీర్మానాన్ని స్పీకర్ శ్రీ బి. బి. సుబ్బారెడ్డి చర్చ లేకుండా సభాహక్కుల సంఘానికి నివేదించారు.

అడ్వకేట్, సమస్యకి ఇచ్చిన నోటీసులో, ఆటవీ శాఖ మంత్రి శ్రీ ఎన్. వెంకటరామనాయుడు రాయలీల్లుడు శ్రీ బి. వెంకయ్యనాయుడుపై చేసిన అలోపణలను ప్రస్తావించారు.

ఆటవీశాఖ మంత్రి తన ఎన్నికల నిధి నమూళ్ళనుంచి 50 వేల రూపాయలు హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో శ్రీ వెంకయ్యనాయుడు అకౌంట్‌లో విలువచేశారని సమర్థించేసిన అలోపణలను నోటీసులో అర్థంతరం చెప్పారు.

ఈ అలోపణ నిరాధారమని, తన క్లయింట్ గౌరవాన్ని పాడుచేయడానికి కావాలని చేసినట్టిదని, ఒక పత్రికలో ప్రచురితమైన ఈ ప్రసంగంవల్ల తన క్లయింట్ కు ప్రజలలో కలిగిన నష్టం వాటిల్లినదని ఆయన లీగల్ నోటీసులో వివరించారు.

సభలో అలువంటి ప్రసంగం చేసినది లేనిది ఒక దారంలో ప్రచురవలాలని, ఆ ప్రతిపక్ష సభ్యుని కోరుతూ. అది నిజమైతే, ఆయనకు ఈ సమాచారం అందిన ఆధారాన్ని చెల్లజేయవలాని నోటీసులో కోరారు.

స్పీకర్ నోటీసుపదివిన తర్వాత, శ్రీ రత్న సభాపతిలేవి, దీనిలో ప్రాథమికమైనకేసు వున్నందున దీనిని, సభాహక్కుల సంఘానికి నివేదించాలని వాదించారు, అయితే జనరల్ సంఘం సభ్యులు శ్రీ ఎ. హనుమంతరావు దీనికి అభ్యంతరం చెప్పారు.

తన క్లయింట్ తరపున లీగల్ నోటీసు బారచేయడం అడ్వకేట్ జస్టిస్టుకు అవిలు విషయంలో మంచి చర్యలు పూర్వం అవలాన్ని సమర్థనీయమైనదని శ్రీ మాధవరావు వాదించారు.

ఈ విషయంలో సభ్యుని సభాహక్కుల ఉల్లంఘన ప్రసక్తి ఏదీ లేదని కూడా ఆయన అన్నారు.

శ్రీ సి.వి.కె.రావు వెంటనేలేచి శ్రీ రత్న సభాపతి పక్షాన వాదించారు.

శ్రీ మాధవరావు అడ్వకేట్ సభ్యుడుగా గాక, అడ్వకేటుగా ఎక్కువగా వాదిస్తున్నారని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. ఇటువంటి విషయాలలో చర్యగైకొనకపోతే చేసు మరొకసారి స్పీకర్‌పైన నోటీసు ఇవ్వవచ్చునని ఆయన చెప్పారు.

తనను రక్షించుకొనేది ఎలాగో తనకు తెలుసునని అంటూ స్పీకర్ తీర్మానాన్ని చర్చలేకుండా సభాహక్కుల సంఘానికి నివేదించారు.

శాసన సభలో చేసిన ప్రసంగానికి ఒక శాసన సభ్యునిపై లీగల్ చర్య గైకొనగలమని బెదరించడమనేది రాష్ట్రంలో, బహుశా దేశంలోనే ఇటువంటి విషయం ప్రప్రథమమని చెప్పవలసివస్తున్నది.

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లకు

విజ్ఞప్తి

మీరు నాకిచ్చిన ప్రోత్సాహ సహకారములు, కార్యరూపంలో నిరూపించుటకు ఈ రోజు నిర్ణయింపబడినది. పోలింగు ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 4 వరకే - వీలైనంత ముందుగా పోలింగు కేంద్రానికి వెళ్ళి మీ మొదటి వోటు నాకు యివ్వండి, మన మిత్రులందరూ అలాగే సహకరించేలాగు తోడ్పడండి.

మీ అమూల్య ప్రోత్సాహ, సహకారములకు ఒకటే ఫలితం. విజయం — ఇది నిశ్చయం.

రాదేపల్లి స్వాతంత్ర్య రామారావు

ఆంధ్రలో రైళ్ళ రాక పోకలకు అంతరాయం

విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్‌లలో ఫైర్‌మెన్ గైర్ హాజరు: గుడ్స్ రైళ్ల రద్దు

హైదరాబాద్, జులై 6—

హెచ్చు సంఖ్యలో ఇంజన్ ఫైర్‌మెన్ గైరుహాజరవడంతో సికింద్రాబాద్, విజయవాడ డివిజన్‌లలో పెక్కు రైళ్ళ రాకపోకలకు తీవ్రమైన అంతరాయం కలిగింది.

"కొందరు ఫైర్‌మెన్ అసమంజసమైన పైఖరిని అనుసరించడంవలన అకస్మికంగా గైరుహాజరుకావడంవలన కొన్ని రైళ్ళను రద్దుచేయవలసి వచ్చినందుకు చింతిస్తున్నట్టు దక్షిణ మధ్యరైల్వే నేడొక ప్రకటనలో తెలిపింది.

విజయవాడ డివిజన్‌లో గూడ్సు రైళ్ళ రాకపోకలు పూర్తిగా స్తంభించినట్టు ఫైర్‌మెన్ కౌన్సిల్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

1968 జులై 7 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : సా॥ 6_54 అనూరాధ : రా॥ 7_54
వర్జ్యం : రా॥ 12_54 నుంచి 2_20 వరకు

• • •

1968 జులై 8 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ త్రయోదశి
త్రయోదశి : పు॥ 3_51 జ్యేష్ఠ : సా॥ 5_20
వర్జ్యం : రా॥ 12_28 నుంచి 1_54 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

పశ్చిమ ఆసియా

ఆరబ్, ఇజ్రాయెలీ ప్రతిష్టంభన పరిష్కారానికి తిరిగి ఒక్కసారిగా పెక్కు ప్రయత్నాలు ప్రారంభమైనాయి. ఇవి ఫలించగలవేమోనన్న ఆశాభావం కూడా పొడచూపుతున్నది.

ప్రెసిడెంట్ నాసర్ ప్రస్తుతం మాస్కోలో సోవియెట్ నాయకులతో మంతనాలు జరుపుతున్నారు. గత సంవత్సరపు ఆరబ్, ఇజ్రాయెలీ యుద్ధం తర్వాత ఆయన రష్యా వెళ్ళడం ఇదే మొదటిసారి. ఆయనకు ముందు సమితి మధ్యవర్తి గున్నార్ జారింగ్ మాస్కోలో సంభాషణలు జరిపి వెళ్ళారు. అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు కూడా ఈ సమస్యపై దౌత్య చర్యలు ప్రారంభించాయి.

గత సంవత్సరపు అనుభవం తర్వాత ఇజ్రాయెల్ సమస్యపై ఈజిప్టు వైఖరిలో మార్పు వచ్చిందనడంలో సందేహం లేదు. ఇప్పుడు ఈ మార్పు మరింత ప్రస్ఫుటంగా కానవస్తున్నది. ఈజిప్టు విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్ మొన్న కోపెన్‌హాగన్‌లో మాట్లాడుతూ, ఇజ్రాయెల్ మనుగడ గుర్తించక తప్పని యదార్థాలలో ఒకటని, దాన్ని నిర్మూలించాలనుకోవడం ఆరబ్‌లు చేసిన పెద్ద పొరబాటు అని అంగీకరించారు.

అంతేకాదు. ఆరబ్, ఇజ్రాయెలీ సమస్యా పరిష్కారానికి దోహదకరంగా తిరిగి సమితి సేనను తమ భూభాగంలో నిలిపి వుంచడానికి ఈజిప్టు ప్రభుత్వం అంగీకరించింది. గత సంవత్సరపు యుద్ధానికి ముందు సమితి సేనను ఖాళీ చేయవలసిందిగా ఈజిప్టు ఆదేశించింది. సమితి సేన నిష్క్రమించడంతో ఈజిప్టు- ఇజ్రాయెల్ సేనలు ముఖాముఖి మోహరించాయి. పరికొద్ది రోజులకే యుద్ధం ప్రారంభమైంది.

ఇప్పుడు తిరిగి సమితి సేనను ఆహ్వానించడానికి ఈజిప్టు అంగీకరించడం అది శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నదనడానికి సూచన. ప్రస్తుతం ముఖాముఖి మోహరించి వున్న ఉభయదేశాల సేనలకు మధ్య సమితిసేన రావడం ఎంతైనా వాంఛనీయం.

అయితే, ఈజిప్టు వైఖరి మారినప్పటికి మిగిలిన ఆరబ్‌రాజ్యాల వైఖరిలో మార్పు కనబడడం లేదు సూయజ్ కాల్వ మూతపడడం వల్ల నష్టం ఈజిప్టుది; వాటిదికాదు. ఆ నష్టాన్ని వాటాలు వేసుకుని అవి భర్తీ చేస్తున్నాయి. దీన్ని ఆరబ్ జాతితో తమ పలుకుబడిని పెంచుకొనడానికి, నాసర్ పలుకుబడిని తగ్గించడానికి వినియోగించుకుంటున్నాయి. ఈ పరిస్థితిని ఈజిప్టు ఎంతోకాలం సహించి పూరుకోవడం కష్టం అందుచేత అది ఏదోవిధంగా ఇజ్రాయెల్‌తో రాజీకి రావడానికి ప్రయత్నించడంలో అసహజం లేదు. కాని, మిగిలిన ఆరబ్‌రాజ్యాల వైఖరికి అది భయపడుతున్నట్టు కనిపిస్తున్నది

అందుచేత ఈజిప్టునేమి, మిగిలిన ఆరబ్ రాజ్యాలనేమి ఇజ్రాయెల్‌తో రాజీకి ఒప్పించవలసిన బాధ్యత వాటికి ఆయుధ, తదితర సహాయం చేస్తున్న సోవియెట్ యూనియన్‌పై వున్నది ఈజిప్టు, సిరియాలు గత యుద్ధంలో కోల్పోయిన ఆయుధబలాన్ని రష్యా భర్తీచేసిన మాట నిజమే కాని, అవి కోలుకొనడానికి ఇంకా కొన్ని సంవత్సరాలు పడుతుంది ఈలోగా అవి బలప్రయోగంతో ఇజ్రాయెల్‌ను సాధించడం కష్టం. ఒకవేళ అందుకు యత్నిస్తే నష్టపోయేది అవే

ఈ విషయం రష్యా గుర్తించింది. అంతేకాక, సూయజ్ కాల్వమూతపడడం వల్ల రష్యా వాణిజ్యానికి కూడా అపార నష్టం కలుగుతున్నది. ఆ కాల్వ సాధ్యమైనంత త్వరలో తిరిగి ప్రారంభం కావాలని రష్యా కోరుతున్నది.

అందుచేత ఇజ్రాయెల్‌తో ఆరబ్ దేశాలు రాజీ పడాలని రష్యా వాంఛించడంలో ఆశ్చర్యం లేదు. ఈ కారణంగానే అది గున్నార్ జారింగ్ మధ్యవర్తిత్వ కృషిని పూర్తిగా సమర్థిస్తున్నది. కనుక ప్రస్తుతం నాసర్ మాస్కోరాకను పురస్కరించుకుని అది ఈజిప్టు, తదితర రాజ్యాలపై ఒత్తిడి తెచ్చి సమస్యను పరిష్కారోన్ముఖం చేయగలదని భావించవచ్చు.

అయితే, ఇంతే బాధ్యత—ఇజ్రాయెల్‌ను రాజీకి ఒప్పించవలసిన బాధ్యత అమెరికా, బ్రిటన్‌లపై వున్నది. ఆరబ్ భూభాగాల నుంచి వైదొలగడానికి ఇజ్రాయెల్ ఇష్టపడడం లేదు. సూయజ్ కాల్వను ఉపయోగించుకొనడానికి దాన్ని అనుమతిస్తే అది రాజీకి సుముఖం కాగలదేమో. ఇందుకు ఈజిప్టును ఒప్పించడం, ఆరబ్ భూభాగాలనుంచి ఇజ్రాయెల్ ఉపసంహరించుకునేట్టు చేయడం జరిగితే కాని ఉద్రిక్తతల సడలింపును తలపెట్టే ప్రశ్నేలేదు ఈ రెండింటిని సాధించడానికి మూడు అగ్రరాజ్యాలు సమన్వితమైన కృషి చేయడం ఎంతైనా అవసరం. పశ్చిమాసియా సంక్షోభం కొనసాగడం మిగిలిన ప్రపంచానికెంత బాధాకరమో అమెరికా, రష్యా, బ్రిటన్‌లకూ అంతే బాధాకరం.

అడవుల పెంపకం

మన దేశంలో జరగవలసిన అసలు పనుల మీద కంటె లాంఛనాల మీద మక్కువ ఎక్కువ. వనమహోత్సవాన్ని ఏటేటా జరపడం ఇట్టి లాంఛనాలలో ఒకటి

కేంద్ర మంత్రిగా వున్నప్పుడు శ్రీ కె. ఎం. మున్షీ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఈ వనమహోత్సవాలు ప్రారంభమైనాయి. ఆ తరవాత అట్టహాసం తగ్గిపోయి వట్టి హాసంగా ఏటేటా ఈ ఉత్సవాలను జరుపుకున్నారు.

విరివిగా ధన వ్యయం, ఉత్సవాలను జరిపించే మంత్రులకు, అధికారులకు విరివిగా ప్రచారం తప్పితే, ఈ వనమహోత్సవాల వల్ల మన అటవీ సంపద ఏమైనా పెరిగిందా అని చూసుకుంటే ఏమీ కనబడదు. కడచిన మూడు ప్రణాళికలలో సుమారు 76 కోట్లు అడవుల పెంపకం నిమిత్తం ఖర్చయింది కాని, 1975 నాటికి మన ప్రయత్నాల ఫలితం మన అవసరాలలో సగం కంటే ఏ కొంచమో మాత్రమే ఎక్కువగా వుంటుంది.

మనదేశంలో అడవుల ప్రాధాన్యాన్ని ప్రజలు గుర్తించకపోవడం ఒక దురదృష్టం. వ్యవసాయ భూమిని విస్తృతం చేయడంకోసం, వంట చెరకు కోసం పచ్చని అడవులను పాడు చేయడం జరుగుతున్నది. క్రమంగా మన అటవీ సంపద నశించిపోతున్నది.

వనమహోత్సవ సందర్భంగా కేంద్ర ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ షిందే తమ రేడియో ప్రసంగంలో తెలిపినదాని ప్రకారం ప్రపంచంలో అటవీ భూమి తలసరి సగటు 1.25 హెక్టేర్లుకాగా, ఇండియాలో 0.15 హెక్టేర్లు మాత్రమే వుంది.

న్యాయంగా ఏ దేశంలో నైనా మూడవ వంతు భూమి అడవుల క్రింద వుండాలని నిపుణుల అభిప్రాయం. కాని మన దేశంలో నూటికి 22 వంతుల భూమి మాత్రమే అడవుల క్రింద వున్నది. మొత్తం మనదేశంలో సుమారు ఏడున్నర కోట్ల హెక్టేర్ల మేరకు మాత్రమే అడవులున్నాయని అంచనా. పూర్వకాలంలో మనది అడవులకు ప్రసిద్ధి చెందిన దేశమే, కాని, పాశ్చాత్య దేశాలలో వలె మనం అడవుల విషయమై శ్రద్ధవహించక పోవడం చేత, వాటిని నరికివేసి భూమిని ఇతరవిధాలుగా ఉపయోగించుకొనడంచేత అటవీ భూమి తగ్గుతున్నది.

భూసారం నష్టమై పోకుండా కాపాడడానికి, వర్షపాతానికి దోహదం చేయడానికి అడవులను సంరక్షించడం, కొత్తవాటిని పెంచడం అవసరం. అధికారుల స్థాయిలో వనమహోత్సవాలు ఎన్ని ఏళ్ళు జరిపినా వాటివల్ల ప్రయోజనం శూన్యం. భారీఎత్తున అడవుల పెంపకం జరగాలి. ఇందుకు ప్రజల సహకారం లభించాలి. ఒక ప్రక్కనుంచి కొత్త మొక్కలు నాటుతుండగా మరొకప్రక్క నుంచి అడవుల విధ్వంసం జరుగుతుంటే లాభంలేదు. అడవుల ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజెప్పి వారి సహకారం పొందడానికి విశేష కృషి జరగాలి.

పార్లమెంటు అధికారాలు తిరుగు లేనివా?-2

(నిన్నటి సంచిక తరువాయి)

ప్రాథమిక స్వత్వాలకు సంబంధించి రాజ్యాంగంలోని సూత్రాలను సవరణల ద్వారా మార్చే అధికారం పార్లమెంటుకు లేదని సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు న్యాయ నిర్వహణశాఖకు, పార్లమెంటుకుసంఘర్షణకు దారి తీసిందని మరొక వ్యాఖ్య.

ఒక కోర్టుకు, దానిముందు హాజరయ్యే కక్షిదార్లకు మధ్య వివాదం వుండవలసిన పనిలేదు. ఆ కక్షిదారు పౌరుడు కావచ్చు. లేదా ప్రభుత్వమే కావచ్చు, ఎవరైనా ఒకటే. నిజమైన వివాదం భారత ప్రజలు, పార్లమెంటు మధ్యనే. ప్రజల ప్రాథమిక స్వత్వాల విషయంలో పార్లమెంటు లోక్యం కల్పించుకోవడం ప్రారంభిస్తే, ఏ పౌరుడైనా ప్రభుత్వాన్ని పార్టీనిచేసి కోర్టులో దావా వేస్తాడు. కోర్టు దాన్ని పరిష్కరిస్తుంది. పైన చెప్పిన సుప్రీంకోర్టు తీర్పులో పౌరునికి అనుకూలంగా కోర్టు నిర్ణయంచేసి, ప్రజల హక్కులను రక్షించింది.

ఉదాహరణకు, ఎలాంటి నిర్బంధం లేకుండా పార్లమెంటు ప్రాథమికస్వత్వాలను కుంచించవచ్చునని కోర్టు తీర్పుచెబితే, అప్పుడు కోర్టుకు, ప్రజలకు వివాదం ఏర్పడిందని చెప్పగలమా? ఈ రెండు సందర్భాలలోను కోర్టు తన నిధులనే నిర్వహిస్తుంది. ఓడిపోయిన కక్షిదారు కోర్టు తీర్పును విమర్శించవచ్చు. కాని, కోర్టును ఓడిపోయిన కక్షి దారుకు ప్రతికూలమైన స్థానంలో వుంచడం మన దేశంలో పరిపాలన సాఫీగా సాగడానికి దోహదం చేయతాలదు.

రాజ్యాంగ నిర్మాణాధికారం ప్రజలకు ఉంటుంది. రాజ్యాంగాన్ని నిర్మించడానికికాని, దాన్ని సవరించడానికి కానిప్రత్యేకాధికారంతో ప్రజలు ప్రతినిధులను ఎన్నుకుంటారు, ఈ అధికారం ప్రజలకే వుంటుంది. వారు ఒక రాజ్యాంగ పరిషత్తును ఎన్నుకుని దానికి ఆ అధికారాన్ని ఇవ్వవచ్చు. రాజ్యాంగ నిర్మాణం జరగగానే రాజ్యాంగ పరిషత్తు అవసరం తీరిపోతుంది. ఆ అధికారాన్ని అది మరొక సంస్థకు యివ్వజాలదు. అలా రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని అది ఒక సంస్థకు ఇవ్వదచ్చుగాని, ఆ సవరణాధికారాన్ని రాజ్యాంగం కిందనే అది చెలాయించగలదు. పార్లమెంటు కనక రాజ్యాంగాన్ని మార్చదలచుకుంటే, అది రాజ్యాంగ పరిషత్తు నిర్మాణానికి ఏర్పాటు చేయవలసి వుంటుంది.

శ్రీ
కోరాడ సుబ్బారావు
(సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి)

ఇప్పటి పార్లమెంటు రాజ్యాంగ పరిషత్తుకంటె ఎక్కువ ప్రజాప్రాతినిధ్యం కలిగినట్టిదని అంటున్నారు. ఇప్పటి పార్లమెంటు వయోజన నియోజకాధికారంద్వారా ఎన్నికైనదని, రాజ్యాంగ పరిషత్తు పరోక్షపు ఎన్నికల ద్వారా ఎన్నికైనదన్న అర్థంలో అయితే, ఇది వాస్తవమే. ఒక ప్రత్యేక సంస్థను ఎందరు ఎన్నుకున్నారన్నది ప్రధానం కాదు. దానికి అప్పగించబడిన అధికారాలెట్టివన్నదే ముఖ్యం. రాజ్యాంగాన్ని సవరించే అధికారంలో ప్రజలు పార్లమెంటును ఎన్నుకోలేదు. అంటే రాజ్యాంగాన్ని నిర్మించే అధికారంలో పార్లమెంటును ప్రజలు ఎన్నుకోలేదు.

ప్రాథమిక స్వత్వాలను కుంచించే అధికారం పార్లమెంటుకు లేదని సుప్రీంకోర్టు నిర్ణయించినా, రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని తనకు దత్తం చేసుకుంటూ పార్లమెంటు రాజ్యాంగంలోని 368 వ సూత్రాన్ని సవరించ వచ్చుననే వాదన కలదు. ఈ సూచనలో ఒక లోపం వుంది. ఈ సవరణ అధికారం రాజ్యాంగంలోని 368 వ సూత్రంలోగాని, 245, 246, 248 సూత్రాలలోగాని కానవస్తుంది. ఆ అధికారాన్ని పురస్కరించుకుని చేసే సవరణ శాసనం కాగలదు. పార్లమెంటు 368 వ సూత్రాన్ని సవరిస్తే అది శాసనమవుతుంది. ఆ శాసనం ప్రాథమిక సూత్రాలను కుంచించే అధికారాన్ని పార్లమెంటుకు యిస్తే, అది రాజ్యాంగంలోని 13 (2) సూత్రానికి భంగకరం కాగలదు. అందువల్ల అది చెల్లనేరదు.

ప్రాథమిక స్వత్వాలను కుంచిస్తూ పార్లమెంటు శాసనంచేస్తే అది చెల్లదు. అది సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించడమే కాగలదు. రాజ్యాంగంలోని 141 సూత్రం ప్రకారం సుప్రీంకోర్టు ప్రకటించిన శాసనం ఇండియాలోని అన్ని కోర్టులు అంగీకరించి తీరాలి. సుప్రీంకోర్టు తీర్పు అమలు జరగిడానికి అధికారులందరు సహకరించాలి. కాగా, ప్రాథమిక స్వత్వాలను కుంచించడానికి పార్లమెంటు పూనుకుంటే అది సుప్రీంకోర్టు తీర్పువైనే తీర్పుచెప్పినట్లు కాగలదు. ఇందువల్ల పరిపాలనలో ప్రతిష్టంభన ఏర్పడుతుంది. దేశంలోని అత్యున్నతమైన సంస్థ సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘిస్తే, ఇక చిన్న సంస్థలు కూడా దాని మార్గాన్ని అనుసరించవచ్చు. సుప్రీంకోర్టు తీర్పు తప్పు అని పార్లమెంటు భావిస్తే, అలాంటి సమస్యే సుప్రీంకోర్టుముందుకు వచ్చినప్పుడు అది మరొక ధృక్పథం అవలంభించాలని పార్లమెంటు దాన్ని కోరవచ్చు.

అమెరికాలో ఈ విధంగానే జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు కొందరికి నష్టం తీర్పులను అమెరికా సుప్రీంకోర్టు యిచ్చిన సందర్భాలు అనేకం. కాని, సుప్రీంకోర్టు తీర్పును అమెరికాలో ఎన్నడూ ఉల్లంఘించడం జరగలేదు.

(సశేషం)

అణ్వస్త్రేతర రాజ్యాల మహాసభ

ఎజెండా విశేషాలు

న్యూయార్క్, జులై 6— ఇక్కడ జరుగనున్న అణ్వస్త్రేతర రాజ్యాల మహాసభ ఎజెండాలోని అంశాలు అణ్వాస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందం వ్యతిరేకించడం మొదలు పర్యవేక్షించడం వరకు ప్రతికూలంగా వుండవని ఇప్పటి బొల్వదర్శాలవారు తెలియజేశారు.

ఈ మహాసభ సన్నిహిత సంఘ సమావేశం శనివారం ఇక్కడ జరిగింది. మహాసభ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 28 వరకు జరుగుతుంది.

సన్నిహిత సంఘం ప్రతిపత్తిపై దానిలోని సభ్యులమధ్య సందేహాలు వున్నందున ఈ సభ్యులు ఇష్టాగోష్ఠిగా సమావేశమై అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందంపై సంతకాలు దృష్ట్యాడు. మనిలో ఈ సమస్యపై చర్చలు దృష్ట్యాడు సవరించబడిన ఎజెండాను ఆమోదించారు. సమితి ఆధ్వర్యాన జరుగనున్న సమావేశంలో పాల్గొనడానికి ఇండియా లేక సమితిలో శుక్రవారం నాడు ఉత్తరాలు తెలియ చేసింది.

1965 లో మొదట ఈ మహాసభను జరపాలని దాదాపు ప్రతిపాదించగా, ఇండియా అందుకు వ్యతిరేకంగా పోటీచేసింది. చాలా అరేనరాజ్యాలు. అగ్రరాజ్య కూటాలు ఓటింగులో పాల్గొనలేదు.

కిందటేడు వత్సరం ఈమహాసభ ఏర్పాటు విషయం అగ్రరాజ్య కూటాలు సముఖత్వాన్ని వ్యక్తంచేశాయి. కాని, చాలా అరేనరాజ్యాలు ఈ విషయంపై ఇండియా అభిప్రాయాన్ని సమర్థించాయి. ఇటీవల జనరల్ అసెంబ్లీలో కూడా చాలా అణ్వస్త్రేతర రాజ్యాలు ఇండియా వైఖరిని బలపరచాయి.

అనేకం కలిపివుంది. అలాగే సాహిత్యకారుడికి కూడా స్వతంత్రమైన ఒక మంత్రాలయం.

యదార్థవాద సాహిత్యం అలోచన ప్రధానమై వుంటుంది. ఆదర్శవాద కవి ఉన్నతమైన ఆలోచనలేకాక, ఉత్తుంగ భావాలు కూడా అర్థవంతం. ఆదర్శవాది కల్పన అదర్శోన్ముఖమై యదార్థంగా కానపడ్తుంది.

యదార్థవాది తన సాహిత్యంలో యథార్థాన్ని ప్రదర్శిస్తాడు. అందులో ఎన్నడూ శ్రేయస్సు, ఆనందమే కానరాదు. అయినా ఆ సాహిత్యం నేటి మానవుడికి ఇష్టమైనది. నిజం అస్పష్టమైనా నిజమైనదే కాబట్టి సాహిత్యంలో ఆదర్శ యదార్థ వాదులు సమన్వయం అవసరం. ఏదైతేనే సాహిత్యంలో ఈ రెండువాదములు ఒకటేనా అనాడే సాహిత్యం చేస్తే ప్రజలకు శ్రద్ధాసక్తుల పెరుగుతుంది.

ఆదర్శ, యథార్థవాద కవితల తారతమ్యం

సంస్కృత భాషలో "సాహిత్యము" అనే పదము క్రొత్తది. అంతకుపూర్వము "వాఙ్మయము" అను పదము ఉపయోగములోనుండేది. ఈ "వాఙ్మయము" స్వరూపమే కావ్యము. అయితే, ఏ శతాబ్దములో యీ "సాహిత్యము" పద ప్రయోగం జరిగిందో తెలుసుకోవాలి. ఏపద శతాబ్దములో భర్తృహరి మొట్టమొదటి సారిగా "సాహిత్యము" పద ప్రయోగాన్ని చేసినట్టుగా సాహితీవేత్తలు చెప్పారు.

"సాహిత్య, సంగీత, కళావిహీనః
సాక్షాత్ పశుపుచ్ఛవిషాణహీనః"

అని చెబుతూ సాహిత్యంలో పరిజ్ఞానంలేని మానవుని లోకలేని పశువుగా పోల్చారు.

ఈ సాహితీక్షేత్రం బహువిశాలమైనది. అందుకే సాహితీక్షేత్రములో ఎన్నో వాదములు బయలుదేరినవి. అయినప్పటికి ప్రబలమైన వాదములు రెండు మాత్రమే: 1. ఆదర్శవాదము 2. యదార్థవాదము. సాహిత్యంలో ఈ రెండు వాదములు అంతర్గతంగా సడుస్తుంటాయి. ఒక రచనలో ఆదర్శవాదమే ప్రధానమైనదిగా వుంటే ఇంకొక రచనలో యదార్థవాదము యథాతథంగా కానవస్తుంది.

ఆదర్శవాద కవులు అధికంగా శాస్త్రీయ విషయముల ద్వారా ప్రభావితులౌతారు. "ఇది చెయ్యండి. అది చెయ్యకండి" అని చెప్పడమే ఆదర్శవాదుల మూలమంత్రం. ఆదర్శవాదులు చెప్పే ఆదర్శములు అందరూ ఆచరించడానికి వీలుగా వుండాలి. ఇంగ్లీషులోని "ఐడియలిజం" (Idealism) అను వాదమే ఆదర్శం. ఆదర్శవాదులు మహోన్నతమైన ఉద్దేశ్యాలను దృష్టిలో పెట్టుకుని వాటిని ఉపదేశించాలని ప్రయత్నిస్తారు. అదే తమ ప్రధాన కర్తవ్యంగా భావిస్తారు. మెథ్యూ అర్నాల్డ్, ఆచార్య రామచంద్ర శుక్లా, ప్రేమచంద్, నెహ్రూ మొదలగువారు ఈ కోవకు చెందినవారు.

యదార్థవాది కవులు ఐతిహాసిక విషయముల ద్వారా ప్రభావితులై రచనలు చేస్తారు. యదార్థవాదమునకు సరియైన నిర్వచనము తీసుకుంటే యదార్థవాదానికి, ఇతిహాసానికి అంత భేదం కానరాదు. ఎందువల్లనంటే యదార్థవాద కవి అది ఇలాగ, ఇది అలా కాదు. అని చెబుతూ ఇతిహాసపు పేజీలు తెరుస్తాడు, ఇది నిజమయినప్పటికి సాహితీ విషయంలో మాత్రం కాదు. ఎందువల్లనంటే కళ ఇతిహాసమైన కళ పేరుతో పిలువబడదు, కామసూత్రకారుని ఉద్దేశ్యంలో కళ. సాహిత్యము పేర్కొనప్పటికి నేను రెండూ ఒకటిగానే కానవస్తున్నాయి. ఎందుచేతనంటే నేను "కళ" కేవలం సాహితీ సీమకే పేరుగా భావించి అనుకోంది. కాని భర్తృహరిశ్లోకాన్ని అనుసరించి సాహిత్యము,సంగీతము, కళ మూడూవేరు. కామసూత్రకారుని ఉద్దేశ్యంలో కావ్యసమస్యాపూరణమే కళ —

"శ్లోకస్య సమస్యాపూరణమ్
క్రీడార్థమ్ వాదార్థమ్ చ"

కాని సాహిత్యకారుడు, ఇతిహాసకారుడు గాని దర్శకశాస్త్రకారుడుగాని కాలేడు. సాహిత్యంలో ఆదర్శ, యదార్థ వాదములకు సమాన విశిష్టతవుంది. యదార్థవాద కవులు యదార్థ చిత్రణకోసమై కేవలం సమాజం, దేశం క్షీణదశను దృష్టిలో పెట్టుకుని వాటినే అధికంగా రచనలలో కన్పింపచేయాలని ప్రయత్నిస్తారు. అదే వారికి రచనాసామగ్రి. ఇతిహాసమంతా యదార్థమైనప్పటికి అది అసత్యం. ఎందువల్లనంటే ఎప్పుడో జరిగింది మనం చూడలేదు కాబట్టి, సాహిత్యము కల్పనలోకూడుకున్నదై నప్పటికి యదార్థం. కారణం నిత్యం మనం ఆ విషయాలను చూస్తుంటాము: అందువలన సాహిత్యంలో యదార్థవాదానికి ప్రత్యేకస్థానమందనే చెప్పాలి.

ఆదర్శవాద కవులు తమ సిద్ధాంతాలను, ఉద్దేశ్యాలను పవిత్రమైనవాటిగాఎంచి వాటిని సమాజంపై రుద్దడానికి ప్రయత్నిస్తారు. అందుకే ఆదర్శవాది కవులేమంటారో చూడండి. యథార్థాన్ని యథాతథంగా చూపడంవల్ల లాభమేమిటి! సమాజ పరిస్థితిని మనం నిత్యమూ చూస్తుంటాము. కాబట్టిసమాజంలోని కుత్సితగుణాలను దూరం చేయాలంటే కొన్ని ముఖ్య ఆదర్శాలను దృష్టిలో వుంచుకోవాలి." ఇది ఆదర్శవాది కవుల వాదం. అందువల్ల సాహిత్యంలో ఆదర్శవాదం అవసరమే. కాని, ఆదర్శవాదకవి నీతిబోధకుడుమాత్రం కాడు. సాహిత్యంలో నీతే ప్రధానమైన దైతే మహాభారతమేమిటి? ద్రౌపతికి అయిదుగురు పాండుపుత్రులకు భార్యావాదం, జూదము, మానవసంహారము, మోసం మొదలైన దుర్నీతి సంబంధ విషయములే కానవస్తాయి. అందువల్ల ఆదర్శవాద కవి నీతిబోధకుడు మాత్రం కాలేడు.

శ్రీ
ఏ. ఏ. రామారావు

సాహిత్యంలో ఏకాలమందైనా, ఎప్పుడైనా ఆదర్శ, యదార్థ వాదముల మిశ్రణ అవసరం. కారణమేమంటే అదర్శము యదార్థం లధారంగా రచింపబడితే, యదార్థము ఆదర్శం సహకారంతో సత్యానికి సుందర రూపాన్నిస్తుంది. అదర్శం మానవుని పాషాణునిగా మారుస్తుంది, అంటే కేవలం తన ఆదర్శాల కోసం మానవుడు ఎంతటి కష్టనిష్ఠురాలైనా ఎదుర్కోడానికి సిద్ధమై ధైర్యంగా నిలబడతాడు. యదార్థము మానవుని నిరాశావాదిగా మారుస్తుంది. అంటే సమాజం యదార్థ రూపాన్ని చిత్రించక ఈ పరిస్థితి ఎప్పుడు మారుతుందో కదా! మన జీవితాలు మరల ఎప్పుడు బాగుపడతాయో కదా? అని నిరాశకు లోనవుతాడు.

యదార్థవాది సాహిత్యం సమాజానికి దర్పణం లాంటిది. సమాజంలోని మంచి, చెడు సగ్గు స్వరూపమే యదార్థవాద సాహిత్యం. యదార్థవాది ఒక ఫొటోగ్రాఫర్ లాంటివాడు. ఏ విధంగా ఫొటోగ్రాఫర్ మన చిత్రాన్ని యథాతథంగా తీయగలడో, అదేవిధంగా యదార్థవాద కవి సమాజంలోని నగ్నసత్యాలనుకూడా యథాతథంగా చిత్రిస్తాడు. అదే యదార్థవాది గొప్పతనం.

ఆదర్శవాది కవి యదార్థానికి దూరంగా కాల్పనిక జగత్తులో లోకకల్యాణానికి, సమాజోద్ధరణకు అవసరమయ్యే ఆదర్శాలను వ్యక్తం చేస్తాడు. తన ఆదర్శాలను సాహిత్యంలో ప్రతిపాదించడానికి కల్పన అవసరం ఎంతైనా ఉంది ఆదర్శవాదికి. కళాకారుడి కల్పన సామాన్యుడి కల్పనకాదు. మేఘములు ఏ రీతిగా భూమికి దూరంగా వుంటూ కూడా ఉపయోగపడుతున్నాయో అదే రీతిగా ఆదర్శవాద కవి ఉహాలోకములో విహరించి, ఆదర్శాలను వల్లెవేసుకుని లోక కల్యాణానికి దోహదకారి అవుతాడు.

ఏనాడైతే సాహిత్యంలో ఆదర్శ, యదార్థ వాదముల సమన్వయం జరుగుతుందో అనాడే సత్యం, శివం, సుందరం స్వరూపమైన సమాజం ఏర్పడుతుంది. దానికి ఒక కారణముంది. యదార్థ వాద కవి సమాజంలోని నగ్న స్వరూపాన్ని మన ముందుంచుతాడు. వెంటనే ఆదర్శవాద కవి మనల్ని తన ఆదర్శాలతో ఉన్నతస్థానానికి తీసుకుపోతాడు. ఆదర్శవాదం ఉన్నతి చెందాలంటే యదార్థ వాదము ఎంతైనా అవసరం. ఆదర్శ, యదార్థవాద కవులు సృష్టించే పాత్రలు సమాజంలో సంచరించే నేటి మానవులే. యదార్థవాద కవుల చిత్రణ సమాజంలోని మంచి, చెడుల రెండింటి పైన ఆధారపడి వుంటుంది. కాని, ఆదర్శవాద కవుల చిత్రణ సమాజపు మంచిపైనే కేవలం ఆధారపడి వుంటుంది. ఆదర్శం యదార్థమనే శిఖరంపై కిరీటంలా ప్రకాశిస్తోంది.

వ్యావహారిక దృష్ట్యా కళ, కళాకారుని అసమాన సృష్టి. అతని దృష్టిలో తాను సృష్టించిన వస్తువు ప్రపంచంలో శ్రేష్ఠమైనది. కాని, కళాకారుడు సాధారణంగా కాల్పనికుడౌతాడు. కల్పనయే కళాకారుని కీర్తి ప్రతిష్ఠలకు మూలకారణం. కల్పన దీనపుపాంతలో కళాకారుడు యదార్థాన్ని వెదుకుతాడో బయలుదేరతాడు. సాహిత్యవారుడి జీవితం సాహిత్యంవరకే పరిమితమై పుంటుంది. కళాకారుడికి, సాహిత్యకారుడికి చాలాభేదం కానవస్తుంది. కళాకారుడు తాను స్వయంగా మహా పట్టణాలలో పుంటున్నప్పటికి తన కల్పనద్వారా కళాకారుడ్కంలో రైతుల బాధలు, గ్రామీణ కష్టాలు సుందరంగా వివరిస్తాడు. ఇది నేటి ఆధునిక కవులు చేస్తున్న పని.

యదార్థవాద సాహిత్యం చాలా తక్కువ కాలం నిలబడుతుంది. కారణమేమంటే దేశ పరిస్థితితోపాటు సమాజం దినదినానికి మారుతూ వుంటుంది. సమాజంతోపాటే యదార్థవాద సాహిత్యంకూడా. అందువల్ల యదార్థవాద సాహిత్యం యుగ సాహిత్యం కాజాలదు. సాహిత్యకారుడు స్వతంత్రుడై అజరామరమైన రచనలుచేస్తాడు. అయితే, ఇటువంటి ఉన్నత సాహిత్యాన్ని సృష్టించాలంటే ఆదర్శముల కల్పన అవసరం. సాహితీ నిర్మాతలు ఒక్క విషయాన్ని జ్ఞాపకం వుంచుకోవాలి. అతడు తన కోసం ఒక విస్తృత ఆలోచనా సృష్టించుకొని స్వతంత్రుడుగా అందులో ఎగురుతూ యదార్థమైన ఉన్నత ఆదర్శాలను చెదుక్కుంటూ మీరిస్తుంటాడు. ఎందువల్లనంటే పంజరంలో బంధింపబడిన చిలుక ఎంత ఆహారాన్ని పెట్టినప్పటికి స్వతంత్రురాలైన కోకిలవలె పాడలేదు. కోయిల అడవులలో విస్తృత ఆకాశపు మాధుర్యం, మౌక్తికం.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలు

నెరవేరనిపక్షంలో కొత్త పద్ధతిలో ఆందోళనకు కార్యాచరణ సమితి నిర్ణయం

హైదరాబాద్, జులై 6— రాష్ట్ర ఎస్. జి. ఓ. ల సంఘ కార్యవర్గం నిర్వహించిన అలుపుగుడు సభ్యుల కార్యాచరణ సమితి వచ్చేవారంనుంచి ఒక కొత్త పద్ధతి ఆందోళనను ప్రారంభించేందుకు నిర్ణయించింది.

ఇటీవల ఇక్కడ సమావేశమైన కార్యవర్గం ఒక తీర్మానంచేస్తూ, ఉద్యోగుల రిజైనింపెంటు ఆందోళనకర స్థాయిలో జరుగుతున్నదని, దీన్ని అరికడితేగాని ప్రభుత్వోద్యోగులలో భద్రత పుంజుకోదని భావించింది.

ఉద్యోగుల కోర్కెలను తీరేటట్టుచేసి, వాటి సాధనకు కార్యవిధానాన్ని రూపొందించే నిమిత్తం జులై 21 నుంచి 28 వరకు హైదరాబాదులో డిపార్టుమెంటల్ ప్రతినిధుల సమావేశాలను జరపాలని. అంతకుముందు జిల్లాలలో ఆ ప్రతినిధుల చర్చలు జరగాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఎంప్లాయీస్ యూనియన్లు ఆఫీసులలో పని ధారాన్ని అగ్గించడానికి నిరాకరిస్తున్న ఎక్స్‌ట్రా పోర్టు పైఖరిని బండిస్తూ, పోర్టు తన వైఖరిని మార్చు కొనకపోతే "పబ్లిక్ టు రూల్" (నిబంధనల మేరకే పని) రూపంలో ఆందోళన సాగించడానికి కార్యవర్గం నిర్ణయించింది.

"తరణ" పద్ధతిని ప్రభుత్వం చట్టవిరుద్ధంగా పరిగణించి ఉద్యోగులను దాని నున్న ప్రభుత్వ చర్యలను కార్యవర్గం ఖండించింది. హైదరాబాదు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎస్. రాజగోపాల్‌ను నిర్బంధించి రిమాండు చేయడాన్ని కూడా కార్యవర్గం నిరసించింది.

సంఘం కోర్కెలను ముఖ్యమంత్రి సంతృప్తికరంగా ప

చిత్రజ్యోతి

తెలుగు చిత్ర వార్తలు

కౌంట్‌డౌన్ షూటింగ్‌లో అతిథిగా వచ్చిన పెద్దపులి

కాశ్మీర్ సుందర దృశ్యాలు కనుచూపు మేరలోనే కళ్ళపడింది ప్రతిమా ఫిలింస్ యూనిట్‌కు, పేలం దగ్గరున్న యార్కాండ్ వద్దనున్న కొండలు, చరియలు, సెలయేళ్ళు పచ్చిక మైదానాలు, రెండువందల సంవత్సరాలనాటి పబ్బళ్ళు, అన్నీ దక్షిణ కాశ్మీర్‌గా తోస్తూంటాయి. అదే "పెవరాయి" కొండల అందం.

లాల్ బ్రదర్స్ నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి ఈ లొకేషన్ ఎన్నుకోబడింది. ప్రసాద్ ప్రొడక్షన్సువారి మూడు కెమేరా యూనిట్స్, ఒక సౌండ్ యూనిట్. రెండు వందలమంది సిబ్బంది ఈ షూటింగ్‌కు ఉపయోగింపబడ్డారు. వీటికితోడుషూటింగ్‌లో మూడుమోటారుసైకిళ్ళు, ఆరులారీలు, రెండు గుర్రాలు. పాయా కత్తి. గన్ ఫైటర్సు యాభై మంది రిజర్వు పోలీసు సిబ్బంది. పోర్టుహాల్కార్ కారు, అసలు నిజమైన రివాల్వర్సు యీ చిత్రీకరణలో ఉపయోగపడ్డాయి, పన్నెండు వందల బుల్లెట్స్ కాల్చబడ్డాయి. ఎఫ్. రాజ్ అనే ఎక్స్‌పర్ట్ ఈ గన్‌ఫైర్ పర్యవేక్షించారు.

ఇండియాలో వున్న 1968 మోడల్ ఒకే ఒక పోర్డ్ ఫాల్కార్ కారును మోటార్ సైకిల్స్ ఛేజ్ కుపయోగించారు. 1966-67 సంవత్సరంలో మోటారు సైకిల్స్ ఛాంపియన్‌గా బహుమతులు పొందిన సింహళ దేశీయుడు "గుణసింగే" ఈ ఛేజ్ నడిపించాడు. అతి భయంకరమైన యీ కొండదారుల్లో, వంకర మలుపుల్లో, అటు ఎత్తైన పర్వతశ్రేణి. క్రింద అగాధమనిపించే ఉరకలెత్తే నదీప్రవాహం మధ్యలో ఈ ఛేజ్ చిత్రీకరించారు. "కరడీ బోన్" అని ఈ ప్రాంతానికి పేరు.

సముద్రతీరానికి 5,300 అడుగులు ఎత్తున్న మన్వాడ్ శిఖరం దగ్గర లారీ ప్రమాదాన్ని చిత్రీకరించారు.

బీదనుంచి పడుగులెత్తే మబ్బుతెరలు చీల్చుతూ అర్కాండ్ బ్రూట్‌లైట్స్ వెలిగేవి. మంచుతెరలకు కొంకర్లుపోయే చలిలో రెండురాత్రుళ్లకూడా ఈ చిత్రీకరణసాగింది. రాజనాల, సత్యనారాయణ, ధూళిపాళ, అనందమోహన్, మిస్టర్ మద్రాస్ అని బిరుదుపొందిన పి. రామకృష్ణ, రాందాబు, బలిరెడ్డి, డాక్టర్ కాళిదాస్ కృష్ణారెడ్డి, మోటార్ సైకిల్ స్పెషలిస్టు, సాంబశివరావ్ స్టంట్‌పార్టీ. ఎఫ్. రాజ్ గన్‌మెన్. యీ షూటింగ్‌లో పాల్గొన్నారు. మే 28 నుంచి జూన్ 4వ తేదీ వరకు షూటింగ్ జరిపారు. అడవిప్రాంతం, కొండప్రాంతం, కాపడంతో రాత్రిపేళల ఐదుబుపవచ్చి అలిగే జనసమూహంనుంచి బాగ్రత్తపడేందుకు ఈ బృందం పెద్దపెద్ద నెగ్గు వెలిగించి పెట్టుపుగా వుండవలసి వచ్చేది. అదుపుతప్పట్టుగానే 9వ తేదీరాత్రి పెద్దపులి ఒకటి ఈ లొకేషన్‌కు వచ్చింది. అది గమనించలేదు ఈ యూనిట్‌లో ఎవరూ. కెమెరా సిజల్డ్ ఎస్.డి.లాల్ "లైట్స్" అని అరిచాడు, అర్కా లైట్స్ ప్రజ్వలంగా వెలిగాయి. కటిక చీకటిరగిగి పోయి పట్టపగలులా వెలిగిపోయింది. ఆ కాంతి చూచింది ఈ పెద్దపులి. గురక ప్రారంభించింది. ఆ గురక విన్న ఈ యూనిట్ గజగజ లాడిపోయారు. కాని ఎవరూ ఏ మాత్రం కంగారు పడకుండా ఎక్కడి వారక్కడే అల్లాగే నిలబడి మౌనంగా దానివైపు చూడడంతో ఆ పులి వెనక్కి తగ్గి ప్రక్కనున్న గుహనుంచి చూడసాగిపోయింది. ప్రతిరాత్రి అనుకుని బయలుదేరడం ప్రతిమా వారు.

ముఖ్య నటులు ఎన్. టి. రామారావు, ముఖ్య నటి షీలాతో అమెరికన్ రైఫిల్ అదనలోనూ, పాండిచ్చేరిలోను, కొన్ని పాటలలోను ముఖ్య ఘట్టాలు చిత్రీకరించడంతో ఈ చిత్రానికి అవసరమైన బౌండ్ డౌన్ యింకుమించు పూర్తి అయినట్లే. ఎస్. డి. లాల్, ఎస్. ఎస్. లాల్, టి. వి. రాజు, లత, రోస. తెలుపెనుక సారథులు.

"తారాశశాంకం"

రామకృష్ణ పిక్చర్స్‌వారు నిర్మించే "తారాశశాంకం" చివరిదశలో వున్నది. తారగా దేవిక, చంద్రుడుగా శోభన్‌బాబు, బృహస్పతిగా గుమ్మడి, శుక్రాచార్యులుగా ధూళిపాళ, ఇంద్రుడుగా మిక్కిలినేని నటించారు. జూన్ నెలాఖరులో ఇంద్ర దర్బారు వేశారు, జ్యోతి, రాధిక నృత్యం జరిగింది. ఈ నృత్యం ఈ చిత్రానికి హైలైట్ అని అనుకుంటున్నారు.

రచన: సముద్రాల. సంగీతం: టి. వి. రాజు, కెమెరా: జి. సత్యనారాయణ, కళ: రాజేంద్రకుమార్, ఎడిటింగ్: బి. హరినారాయణ, దర్శకత్వం: మానాపురం అప్పారావు, నిర్మాత: జి. సత్యనారాయణ. ఆగస్టు నెలాఖరుకుగాని, సెప్టెంబర్ మొదటివారంలో గాని ఈ చిత్రం రిలీజ్‌కు సిద్ధంగా వున్నది.

ఆంధ్ర, రాయలసీమ, శ్రీగౌరీ పిక్చర్స్ ద్వారాను, నైజాం ఉషా ఫిలిమ్స్ ద్వారాను విడుదల అవుతున్నది.

"నిన్నే పెళ్ళాడుతా"లో రామారావు, భారతి

చిత్ర సమీక్ష: "మన సంసారం"

తన భర్త చిన్నప్పుడు ఎలా పెరిగిందీ ఎందరు ఎన్ని కష్టాలు పడితే పెరిగిందీ సాధారణంగా భార్యకు తెలియదు, అతని ప్రేమ తనపైన తప్పితే, అతనిని పెంచిన వారిపైన కాని, అతనిని ఒకప్పుడు అదుకున్న వారిపైనకాని పడితే భార్య సహించ లేదు. భర్తపై మరొకరు అధికారం చెలాయించినా, అమె సహించలేదు.

"మన సంసారం"లో మధు భార్య సుధలోని ఈ లోపమే పండు వంటి ఆ సంసారాన్ని కష్టాల పాలు చేసింది.

విశ్వం, మధు అన్నదమ్ములు. చిన్నప్పుడు తండ్రిపోయాడు. వారితండ్రి రామచంద్రయ్య ఆత్మహత్యకు కారకుడైన రావు బహదూర్ ధర్మారావు తన కుమార్తె సుధను రామచంద్రయ్య రెండవ కుమారుని కిచ్చి వివాహం చేసి, తన పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలనుకుంటాడు. అయితే, మధు రామచంద్రయ్య కొడుకని ధర్మారావుకు తెలియదు.

మధు, సుధ ప్రేమించుకుంటారు. వారి ప్రేమను గురించి తెలుసుకున్న అన్న, వదిన అన్నపూర్ణా ఇద్దరికి వివాహం చేస్తారు. మధు చదువు కోసం వదిన తన మంగళ సూత్రాన్ని కూడా తాకట్టు పెట్టింది.

"జీవిత బంధం"లో కృష్ణకుమారి

ఆ దంపతులు తాము పస్తులుండి మధుకు చదువు చెప్పిస్తారు.

కాని, ఈ విషయం సుధ కేమి తెలుస్తుంది? మధును పెండ్లి చేసుకుందామని కలలు కని, అది సాధకక అ కుటుంబంపై కక్ష కట్టిన గజలక్ష్మి మాటలు విని సాక్షాత్తు అన్నపూర్ణ వంటిదైన తొడికోడలుపై సుధ దొంగతనం ఆరోపిస్తుంది. మధు అన్నపూర్ణను కొడతాడు, చివరికి విశ్వం, అన్నపూర్ణ ఇల్లు విడిచి వెళ్ళిపోతారు.

మధుకు జ్ఞానోదయమై దీని కంతటికీ కారకురాలైన భార్యను వెళ్ళగొడతాడు. ఆమె పుట్టింటికి వెడితే తండ్రి చివాట్లుపెడతాడు. ఆత్మహత్య చేసుకోదోయిన సుధ చేతిలో రివాల్వరు తన తండ్రినే కాల్చివంపుతుంది. అయనను తానే చంపానంటుంది సుధ. కాదు తానే చంపానంటాడు ఆమె బావగారు విశ్వం. ఎవరు హంతకులు?

ఈ చిక్కు సమస్యను హాస్యనటుడు చలం (అపర హాసుడు తు) పరిష్కరిస్తాడు. ఎలా పరిష్కరించాడో చిత్రం చూస్తేనే తెలుస్తుంది.

వినోదెట్టి సంభాషణలు కొన్ని సన్నివేశాలలో ప్రేక్షకుని కదిలిస్తాయి. టి. వి. రాజు సంగీతం సహజంగా చెవికి యింపుగా వుంది.

ఈ చిత్రంలో ఉదాత్త స్వభావులైన

"భలే మొనగాడు"లో మోదుకూరి సత్యం

భార్యాభర్తలుగా, అన్నా-వదినలుగా (మధుకు) గుమ్మడి, అంజలి నటన ఉన్నత స్థాయిని అందుకున్నది, ముఖ్యంగా తన భార్యను తమ్ముడు కొట్టినప్పుడు గుమ్మడి నటన "హాట్సాఫ్".

మధుగా శోభన్‌బాబు, సుధగా భారతి పాత్రోచితమైన నటన ప్రదర్శించారు.

గజలక్ష్మి (రమాప్రభ) విచ్చెత్తి మదగజంవలె నృత్యంచేస్తూ రకరకాల విన్యాసాలు పాడే సన్నివేశం కొన్ని తరగతుల ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తుంది. దొంగ భక్తుడుగా. మోసగాడుగా ముక్కామల నటన. రావుబహదూర్ ధర్మారావుగా శ్రీ నాగయ్య నటన ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఈస్టిండియావారు విడుదలచేశారు.

గోపాలకృష్ణ ప్రొడక్షన్

పూర్ణా అధినేత శ్రీ కామరాజ్ గోపాలకృష్ణ ప్రొడక్షన్‌వారి చిత్రానికి కెమెరా అన్ చేశారు. ఇది ఒక సాంఘిక చిత్రం. కె. హేమాంబరధరరావు దర్శకత్వం నిర్వహిస్తున్న ఈ చిత్రనిర్మాత కె. గోపాలకృష్ణ. పాలాంబి మిత్రులువచ్చి ఆశీర్వదించారు.

దాశరథి వ్రాసిన పాటను బేబీపద్మిని, బేబీ మల్లిక, ఎస్. టి. రామారావు, ధూళిపాళ పై చిత్రీకరించారు. ఈ పాట" మంచి వాడు మా బాబాయ్". ఈ నెలలో రెండు షూటింగులున్నవి. అవి జులై 10 నుంచి 13 వరకు, 21 నుంచి 24 వరకు వుంటాయి.

రామారావు, జయలలిత, నాగభూషణం, పద్మనాభం, రాజ్‌బాబు, ధూళిపాళ, ముక్కామల, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, రాని కొండలరావు, కాకరాల. రమాప్రభ, టి.జి. కమలాదేవి, రాధాకుమారి, బేబీపద్మిని, బేబీ మల్లిక, జ్యోతిలక్ష్మి నటిస్తున్నారు.

కథ: ముళ్ళపూడి వెంకటరమణ, మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ, సంగీతం: టి. వి. రాజు. పాటలు: దాశరథి, కొసరాజు, ఆర్ట్: బి. ఎస్. కృష్ణ, కెమెరా: వి. ఎస్. ఆర్. స్వామి, నృత్యం: దా స ప్ప, పాటలు: సుశీల, పిఠాపురం, మాధవపెద్ది, విడుదల: పూర్ణా, స్టూడియో: ప్రసాద్. ప్రొడ్యూసర్ కె. గోపాలకృష్ణ.

"పోస్టుమన్ రాజు"లో రవిచంద్రన్, జయశంకర్

"బంగారుగాజులు"లో విజయనిర్మల

చిత్రకథ: "జీవితబంధం"

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో సేనకమాండర్ రావు, సుబేదార్ మేజర్ జగత్‌సింగ్ కలిసి పనిచేశారు, దురదృష్టవశాత్తు యుద్ధరంగంలో రావు కూలిపోతూ తన మొదటి భార్య, పిల్లలిద్దరు రెండవ భార్య చంద్రకాంతం దగ్గర పున్నారని, వారి క్షేమసమాచారాలు తెలుసుకోవలసిందని జగత్‌సింగ్‌ను కోరాడు.

యుద్ధరంగంలో తన భర్త మరణించాడని విన్న చంద్రకాంతం అస్తికోసం మొదటి భార్య పిల్లలిద్దరిని చంపవలసిందని తన తమ్ముడైన రంగాను అదేశించింది. రహస్యంగా చంపడానికి తీసుకువెళ్ళిన పిల్లలు అదృష్టవశాత్తు తప్పించుకొని పారిపోయారు. వారిని చంపాసని చెబుతూ చంద్రకాంతమ్మవద్ద రంగా డబ్బు గుంజుకొంటూ వుంటాడు.

యుద్ధం ముగిసిన పిదప జగత్‌సింగ్ చంద్రకాంతమ్మను కలుసుకొని, పిల్లల సంగతి అడగ్గా, వాళ్ళు చనిపోయారని రంగా చెబుతుంది. సింగ్ నమ్మడు. ఊరూరా గాలిస్తూ, జమను పట్నానికి మార్చుకొంటాడు.

ఇద్దరు పిల్లలు ఊరూరా బిచ్చమెత్తుకుంటూ తిరిగి పట్నం చేరుకొంటారు, విధివైపరీత్యం వల్ల వేరైపోయారు. చిన్నపిల్ల కాంతమ్మ అనే ధనవంతురాలి ఇంట స్వర్ణ అనే పేరుతో పెరిగి పెద్దదైంది. పెద్దపిల్ల అష్టకష్టాలుపడి, చివరికి జగత్‌సింగ్‌వద్దకే చేరుకుని, జమున అనే పేరుతో పెద్దదౌతుంది.

స్వర్ణ, జమున, రాము (కాంతమ్మ కుమారుడు), జగత్‌సింగ్ మేనల్లుడు జగ్గూ. ఒకే కాలేజీలో బి. ఎల్. చదువుతూ వుంటారు. స్వర్ణ తన చెల్లెలని జమున గుర్తిస్తుంది, జమున, రాము బి. ఎల్. ప్యాసైనారు. వారి స్నేహం ప్రణయంగా మారుతుంది.

కాంతమ్మ, చంద్రకాంతమ్మ తన చిన్ననాటి చెలిమిని పురస్కరించుకొని స్వర్ణను, రామూకు పెళ్ళిచేస్తారు. పెళ్ళి జరిగేవరకు జమునకు ఈ సంబంధం ఫలానా అని తెలియదు, అతను, రాముకు కూడా పెళ్ళి చేద్దామనుకుంటుంది చంద్రకాంతమ్మ, కుమారుని కోరిక సంగతితెలియని కాంతమ్మ సరే సంటుంది, కాని రాము జమునను ప్రేమిస్తున్నందున అవివాహం అగిపోతుంది. దానికి బాధ్యురాలు జమునే అని గ్రహించిన రామ స్వర్ణ గొంతులో జమునను హోటల్‌కు రప్పించి, బలాత్కరించి జైలు పాలైనాడు. తన చెల్లెలి జీవితం నాశనం కారాదని జమున, జగత్‌సింగ్‌ను వ్యతిరేకించి రామపై కేసు ఉపసంహరించుకొంటుంది. ఈ చర్య మూలంగా జమున, జగత్‌సింగ్‌లు వేరైపోయారు.

యుద్ధంలో చనిపోయాడనుకొన్న కమాండర్ రావు తిరిగివచ్చి తన చిన్నారి కుమార్తెలకు అన్యాయం జరిగినందుకు చంద్రకాంతమ్మను చంపడానికి బయలుదేరి వెళతాడు. చనిపోయాడనుకొన్న కమాండర్ రావు తిరిగి ఎలా వచ్చాడు? తన స్నేహితుడు జగత్‌సింగ్‌ను ఎట్టి పరిస్థితులలో కలుసుకొన్నాడు?

స్వర్ణ సంసారం తిరిగి చిగురించిందా, లేదా?

తెగిపోయిన గాలిపటాలవలె విడిపోయిన ఈ జీవితాలన్ని మళ్ళి ఎలా కలుసుకొన్నాయో తెరమీదనే చూడాలి మరి!

ఎ. ఎస్. పి. పైనాన్సియర్స్ సమర్పించే మురుగా ఫిలిమ్స్‌వారి "జీవిత బంధం" చిత్రం కథ యిది. కృష్ణకుమారి, గీతాంజలి, రాకృష్ణ, రాజనాల, మున్నగువారు నటించిన ఈ చిత్రాన్ని శ్రీ ఎం. ఎస్. గోపీనాథ్ డైరెక్టు చేశారు. శ్రీ ఘంటసాల సంగీత దర్శకుడు. రచన: విద్వాన్ రాజశేఖర్. మోహన్ ఫిలిమ్స్‌వారి ద్వారా ఆంధ్రలో అతిత్వరలో విడుదలకానున్న చిత్ర మిది.

"పరివార్"లో సంధ, జితేంద్ర

"నైట్ ఇన్ లండన్"

రాంతా కనకాలు చూపునిచేత ఏ పని నైనా చేయిస్తాయి.

"నైట్ ఇన్ లండన్"లో విప్రోహుల మనసు ఆకర్షించింది లక్షల రూపాయలు ఖరీదుచేసే ఆ వజ్రాల హారమే కాదు— యాటంబాంబులను తయారుచేసే రహస్యం దానిలో వున్నందున దాన్ని తస్కరించి తీసుకురావడానికి వారు రేణు అనే అమ్మాయిని లండన్ పంపారు. ఇంతా చేస్తే ఆ హారం అసలు దుబుదానిది, ఆ హారాన్ని అసలు సంచి కాజేయ్యడానికి విప్రోహుల మనుతా వేసే ఎత్తులు, వారికి పైఎత్తులు చేస్తూ జేమన్ అనే అబ్బాయి రేణును రక్షించడం, చివరికి అసలు హారం అది కాదని తెలిసి విప్రోహులు దానికోసం వీరుడే ఎగబడడం, జేమన్ వారిని ఓడించి, హారాన్ని స్వాధీనం చేసుకొనడం, ఈమధ్యలో చెరిగి పెద్దదైన రేణు, జేమన్‌ల ప్రణయం పరిణయంగా మారడం "నైట్ ఇన్ లండన్"లోనివిశేషాలు.

చిత్రంలోని ప్రత్యేకాకర్షణ లండన్, రోమ్, జూరిచ్ వీరూట్, పారిస్, హాంకాంగ్ మొదలైన నగరాల దృశ్యాలు, ఆయా నగరాల దృశ్యాలు కళ్లకు కట్టినట్టు కనిపించి, కన్నులపండువు చేస్తాయి.

రేణుగా మాలాసిన్హా అందాలు ఒలకబోస్తే, జేమన్‌గా విశ్వజిత్ అమెకు తీసిపోలేదు. హెలెన్, జానీవాకర్, అన్వర్‌హుస్సేన్‌ల నటన చిత్రాన్ని రక్తికట్టిస్తాయి, మరి లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం మరొక ఆకర్షణ. ప్రిజు దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో వైజాగ్ పిక్చర్స్ వారు విడుదల చేశారు.

"నేనంటె నేను"

తమిళంలో విజయవంతంగా పోయిన "నాన్" చిత్రాన్ని పి. పల్లిభార్జునరావు, పి. బాబు, సుజాత ఫిలిమ్స్ ద్వారా "నేనంటే నేను" గా రీమేస్తున్నారు. ఇందులో కృష్ణం



"పుట్టరికాలు"లో గుమ్మడి

రాజు, జూనియర్ శ్రీరంజని నటిస్తున్నారు.

దీనికి డైరెక్టర్ వి. రామచంద్రరావు. ఇందులో నటీనటులు. కృష్ణ, కాంచన, చంద్రమోహన్, సంధ్యారాణి, కృష్ణంరాజు, జూనియర్ శ్రీరంజని, నాగభూషణం, రాధాకుమారి, సూర్యకాంతం, నెల్లూరి కాంతారావు, రాని కొండలరావు, రాజేశ్వరి, కె. వి. చలం, సుధామాల, విద్యశ్రీ, సంకరలక్ష్మి.

మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ. సంగీతం: కోదండపాణి, పాటలు: కొసరాజు, దాశరథి, అప్పలాచార్య, ఆత్రేయ, నారాయణరెడ్డి. గాయకులు: సుశీల, బాలసుబ్రహ్మణ్యం, జానకి, మాధవపెద్ది. నృత్యం: సీను, ఎడిటర్: ఎస్. ఎస్. ప్రకాశ్. రిలీజ్: రాజశ్రీ.

"బాంధవ్యాలు"

ఎస్. వి. రంగారావు రెండవ చిత్రం "బాంధవ్యాలు" ప్రేక్షకులు నెఫాస్ అనే విధంగా వున్నదని రచిస్ చూచిన వారంటున్నారు.

ఈ చిత్రం సెన్సార్ అయి విడుదలకు సిద్ధంగా వున్నది. ఇందులో రంగారావు, సావిత్రి, హరనాథ్, ధూళిపాళ, చంద్రమోహన్, రాజనాల తదితరులునటిస్తున్నారు.

డైరెక్షన్: రంగారావు, సంగీత దర్శకుడు: రాజేశ్వరరావు పాదరుడు హనుమంతరావు.

విజయవాడలో సినిమాలు

విజయా	నైట్ ఇన్ లండన్
వినోదా	చల్లనమ్మ
లక్ష్మి	అవధ్రమము
కైహింద్	చుట్టరికాలు
దుర్గాకామందిరం	రాజు
అలంకార్	ఇడిగోనంతాలు
రామా	అత్తగారు కొత్తోడలు
ఈశ్వర్	గోపుల గోపన్న
మారుతి	మన సంసారం
రేస్‌మహాల్	బ్రహ్మచారి
సరస్వతి	లోగుట్టు పెరుమాళ్లకెరుక
రాజమహల్	చిన్నారి పాపలు
శ్రీనివాస్	గైడ్
నవరంగ్	లవ్ పెరేడ్
లీలామహల్	బార్న్ ఫ్రీ
దుర్గామహల్	మంచి చుట్టుంగం

"గుణదాసి"లో భారతి

"టీచరమ్మ"

సుబ్బలక్ష్మీవారి తమిళచిత్రం "టీచరమ్మ" విజయవంతంగా నడిచింది. ఇప్పుడు దానిని తెలుగులో పునర్నిర్మించాలను కుంటున్నారు, బి. యస్. నారాయణ ఈ "టీచరమ్మ"గా రూపొందించబోతున్నారు. దాసం గోపాలకృష్ణ మాటలు వ్రాశారు. టి. ఆర్. పాప సంగీతం. రామమోహన్, శోభన్‌బాబు, వాణిశ్రీ ముఖ్య తారలు.

ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఆతనిని ప్రేమించి, మోసగింపబడిన రూపపాత్రను ఝాంతాన్ నిర్వహించింది.

కళ్ళ చూడూలుగా కనిపించినా, పోస్టర్ సభరితంగా, అడుకుణం సమ్మిళితా సాగించిన చిత్రీకరణ అద్భుతంగా వుంది, ముఖ్యంగా సీనియర్ మహమ్మద్‌ను అనుకరిస్తూ జూనియర్ మహమ్మద్ రికార్డు పాటకు అనుగుణంగా చేసిన నృత్యం చిత్రానికి హైలైట్. శ్రీ వెంకటరమణా పిక్చర్స్ విడుదల చేసిన ఈ ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం ప్రస్తుతం విజయవాడ రేస్‌మహాల్‌లోనడుస్తున్నది.



"షికార్"లో అధాపరేడ్

విద్యా సంబంధ ప్రకటన

గుంటూరులోని యు. ఎల్. సి. ఎమ్. గ్రాడు పునర్నిర్మాణ పాఠశాల 1968 జులై 25 వ తేదీన పునఃప్రారంభ మవుతుంది. పర్చడసాయం, చేనేత, కోళ్ళ పెంపకం, పశుపుల పెంపకాలలో రెండు సంవత్సరాలు బోధన గావబడును. ఈ పాఠశాల 1928 లో సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్, హైదరాబాద్ వారిచే గుర్తించబడింది. 8 వ తరగతితో ఉత్తీర్ణులై 9, 10, 11, 12 తరగతులు పాసైన మరియు తప్పినవారు ప్రవేశానికి అర్హులు. దరఖాస్తు ఫారములోబాటు ప్రాజెక్టన్‌ను కూడా ఒక రూపాయి మనియార్డరు ద్వారా పంపి కరస్పాండెంట్ నుండి పొందవచ్చును. జులై 18 వ తేదీ దరఖాస్తులు స్వీకరించబడాలి గమనిక.

చిరునామా:

శ్రీ బి. డి. అనిర్వాణం, B Com,

కరస్పాండెంట్,

U. L. C. M. హయర్ కిరన్‌స్ట్రక్షన్ స్కూల్,

పోస్టు బాక్స్ నంబర్.232, గుంటూరు—2.

గ్యారంటీ చికిత్స

కడుపు నొప్పులు, పురుషుల సరములు బలహీనత, మూత్ర నష్టము, మూర్ఛలు, జ్వరవ్యాధులను ప్రత్యేక విధులు లగు "నాడీ ప్రవీణ" డా॥ A. R. ప్రసాద్. యీ క్రింది విధముగ క్యాంపులు చేసి రోగులను పరీక్షించి మందులు నీయగలరు. పోస్టుద్వారా మందులు రెప్పించుకొను వారు అడ్వాన్సు రూ 15/— స్వయముగానాని, M. O. ద్వారా గాని పంపవలెను.

క్యాంపులు: ఉడ్‌లాండ్స్ హోటల్, జులై 4, 5, తేదీలు, 6వ తేదీ మధ్యాహ్నము వరకు.

కడప: మైసూర్ మోడరన్ లాడ్జి, 7, 8, 9 తేదీలు.

వివరములకు: 20 పై. స్టాంపులో "నాడీ ప్రవీణ" డా॥ A. R. ప్రసాద్ B. A. M & S రవీంద్ర సర్వింగ్ హోం, చీరాల, గుంటూరు జిల్లా.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారి అభిప్రాయము

శ్రీ ఏ. ఆర్. ప్రసాద్ నా నాడిని మాత్రమే పరీక్షించి నా ఆరోగ్య పరిస్థితి, అందుకుగల కారణములను వివరముగ చెప్పియున్నారు. అన్నియు వాస్తవము. వీరికిగల యిట్టి అపూర్వ ప్రతిభను అభినందించుచున్నాను.

హైదరాబాద్ 28.6.67 } (సం) అక్కినేని నాగేశ్వరరావు
సినీనటుడు

కొలంబియా పిక్చర్స్‌వారి సినిమాస్కోప్ కలర్ చిత్రం "బార్న్ ఫ్రీ"లో వర్జీనియా మెక్కెన్నా, బిల్ ట్రావెర్స్

"ఈజిప్టు శాంతిని వాంఛిస్తున్నది"

ఆక్రమిత ప్రాంతాల విముక్తి తమ అంతిమ లక్ష్యంగా ప్రెసిడెంట్ నాసర్ స్పష్టీకరణ

మాస్కో సంప్రతింపులు పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి దోహదం చేసే సూచన

మాస్కో, జులై 6—

"ఈజిప్టు శాంతిని వాంఛిస్తున్నదని, అయితే కడచిన సంవత్సరం పశ్చిమ ఆసియా యుద్ధంలో ఇజ్రాయెల్ ఆక్రమించిన అరబ్ భూభాగాన్ని విముక్తి పరచడానికి కృతనిశ్చయంతో వున్నదని ప్రెసిడెంట్ నాసర్ నిన్న ఇక్కడ చేర్కొన్నారు.

సోవియెట్ అగ్రనాయకులు బ్రెజ్నేవ్‌లో తన గౌరవార్థం యిచ్చినవిందు సందర్భంలో ప్రెసిడెంట్ నాసర్ ప్రసంగిస్తూ "ఇజ్రాయెల్ దురాక్రమణ భటులను ఎట్టి మూల్యం చెల్లినప్పటికి వమ్ము చేయడమే మా అంతిమ లక్ష్యం" అని స్పష్టపరచారు.

ప్రెసిడెంట్ నాసర్ అరబ్ భాషలో ప్రసంగించారు. దాని తర్జుమాను పత్రికా విలేకరులకు ఈజిప్టు అధికారి అందజేశారు.

ఆక్రమిత అరబ్ ప్రాంతాలనుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణకోసం అనువుగా కొత్తగా ఎట్టి మిసహాయింపులను ప్రెసిడెంట్ నాసర్ యివ్వడానికి సిద్ధంగా లేరని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఇజ్రాయెల్ ఉనికి వాస్తవమైనదని, అదే విధంగా ఈజిప్టు గుర్తిస్తున్నదని ఈజిప్టు విదేశాంగమంత్రి ఇటీవల చేసిన ప్రకటనలోని అంశాలను ఈజిప్టు అధికారులు ఇక్కడ పునరుద్ఘాటించడం లేదు.

కడచిన సంవత్సరం జూన్‌లో ఇజ్రాయెల్ ఆక్రమించిన అరబ్ భూభాగాలనుంచి వైదొలగిన తరువాత పశ్చిమ ఆసియా దేశాలు ఆయుధాల సరఫరాపై ఆంక్ష విధించాలనే సోవియెట్ సూచన విషయం ప్రెసిడెంట్ నాసర్ తమ ప్రసంగంలో ప్రస్తావించలేదు.

అయితే పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి ఈజిప్టు, సోవియెట్ యూనియన్ కొత్తగా చొరవను ప్రదర్శించవచ్చునని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. పశ్చిమ ఆసియా సంక్షోభం శాంతియుత పరిష్కారానికి ఉభయదేశాలు కృషిచేసే అవకాశం లేకపోలేదని అంటున్నారు.

ప్రెసిడెంట్ నాసర్ సరసన సోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ పద్గోర్నీ, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి బ్రెజ్నేవ్ ప్రభృతి కోసిగిన్ వున్నారు.

ఇజ్రాయెల్ సామ్యవాదుల పాలన దాదాపు ప్రజాసంక్షేమాల పరిరక్షణతో పశ్చిమ ఆసియాలో కృషి చేస్తున్నదని ప్రెసిడెంట్ నాసర్ ఆరోపించారు.

ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకొనడానికి జోయోనిజం లక్ష్యమని పెద్దదవుతున్నదని ప్రెసిడెంట్ నాసర్ అన్నారు.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నేవ్ ప్రసంగిస్తూ ఈజిప్టు, ఇతర అరబ్ దేశాలకు సహాయం చేసే విధానాన్ని రష్యా కొనసాగించగలదని అన్నారు.

"ఈవిషయంలో ఎట్టి సందేహానికి తావు లేదు" అని బ్రెజ్నేవ్ అన్నారు.

"దురాక్రమణ అవశేషాల నిర్మూలనలోను. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణకోసం జరిగే పోరాటంలోను రష్యా అరబ్ మిత్రదేశాల వైపున పుంటుంది"అని ఆయన హామీ యిచ్చారు.

దక్షిణ కొరియాపై చైనా అణ్వస్త్రి దాడి జరిపితే....

అణ్వస్త్రాలతో ఎదురు దాడికి అమెరికా హామీ

సియోల్, జులై 6— దక్షిణ కొరియాపై చైనా అణ్వస్త్రాలతో దాడి చేసిన పక్షంలో తాము కూడా తిరిగి అణ్వస్త్రాలతో ఎదురు దాడిజరపగలమని అమెరికా నిన్న దక్షిణకొరియాకు హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందంపై దక్షిణకొరియా మొన్న సోమవారంనాడు సంతకంచేసిన సందర్భంలో అమెరికా ఈ హామీనిచ్చిందని స్థానిక పత్రిక పెల్లడించింది.

పారిస్ సంప్రతింపులలో ప్రతిష్టంభన తొలగింపు

ఉథాంట్ కృషి చేసే సూచన

న్యూయార్క్, జులై 6—

వియత్నాం శాంతి సంప్రతింపులలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించే అవకాశాలను గురించి పరిశీలించేందుకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను ఫ్రెంచి విదేశాంగమంత్రి ఆహ్వానించారు.

ఉథాంట్ ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గం నాయకునితో సంప్రతింపులు జరిపిన అనంతరం అధికార ప్రకటన వెలువడవచ్చునని సమితి దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఉథాంట్ ప్రస్తుతం యూరప్‌లో పర్యటిస్తున్నారు. ఆయన నిన్న జినీవా వచ్చారు. జినీవా నుంచి పారిస్‌వెళ్ళారు.

వియత్నాం సంప్రతింపులు ప్రారంభమయినప్పటి నుంచి ఉథయ పక్షాలతో ఉథాంట్ ఎట్టి సంబంధాలు పెట్టుకొనలేదు. అభిసరమైతే "అట్టి సంబంధాలను" పెట్టుకొనగలనని ఇటీవల ఉథాంట్ ప్రకటించారు.

వరంగల్లు జిల్లాలో వ్యవసాయకాభివృద్ధి కార్యక్రమాలు

పరిషత్తు ఛైర్మన్ శ్రీ ధర్మారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, జులై 6—జిల్లాలోని వ్యవసాయక కార్యక్రమాలపట్ల ప్రత్యేకమైన శ్రద్ధను గైకొంటున్నామని, రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరా-ఇత్యాది విషయాల పట్ల ఏ విధమైన ఇబ్బందులు లేవని జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పింగిలి ధర్మారెడ్డి మొన్న ఇక్కడ వివరించారు.

సరయిన వర్షాలు పడితే వ్యవసాయానికి పరే విధమైన ఇబ్బంది ఉండదని ఆయన చెప్పారు.

హరిజన, గిరిజన ప్రదేశాలలో నీటి పారుదల సౌకర్యాల విషయంలో వారి ఇబ్బందుల విషయంలోజిల్లా కలెక్టరు డిప్యూటీ కమిషనర్‌గా ఏర్పడిన వ్యవస్థద్వారా కొన్ని ప్రత్యేకమైన నిర్మాణాత్మక కార్యక్రమాలను నిర్వహింపవలసిన అవసరత జిల్లా కలెక్టరుపై కనబడుతున్నదని శ్రీ ధర్మారెడ్డి వెల్లడించారు.

జిల్లా పరిషత్తు విద్యాశాఖను సంబంధించి సంతవరకు ఈ సంవత్సరం కొత్త ఉద్యోగావకాశాలు ఏ మాత్రం లేవని, మూడు సంవత్సరాల నుంచి ట్రయినింగ్ పొందిన వారిలో కొందరికి ఇంతవరకు ఉద్యోగాలు కల్పించే అవకాశాలు రాలేదని ఆయన వివరించారు. అయినప్పటికి, సైన్సు, గణిత శాస్త్ర పట్టభద్రులను కొందరిని తీసుకొన వలసిన అవసరం వున్నదని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుల వేతనాల చెల్లింపులో జాప్యానికి సంబంధించి తమ లోపం ఏమీ లేదని, అయితే, అకౌంట్సుశాఖ ఒకటి అదనంగా రావడంవల్ల వారు ఉపాధ్యాయుల అపాయింట్‌మెంట్స్‌హోర్డు సాంక్షన్ తదితర విషయాలలో జిల్లాపరిషత్తుసీస్పష్టకపూర్వం జరిగిన పనులకు కాబలసి రావడంవల్ల అని వెంటనే లభించే అవకాశం లేనందువల్ల. మరికొన్ని సాంకేతికమైన చిక్కులవల్ల ఆలస్యం జరుగుతున్నదని శ్రీ ధర్మారెడ్డి తెలియజేశారు.

పరిషత్తు ఆధ్వర్యాన గ్రామాలలో పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి ఏమి అవకాశాలు కనబడడంలేదని శ్రీ ధర్మారెడ్డి అభిప్రాయపడినారు.

పట్టణాలలోని విద్యార్థులకువలె గ్రామాల విద్యార్థులకు ఇతర వస్త్రవహారాల ప్రభావం లేకపోవడం, ఉపాధ్యాయులకు బోధనావకాశాలు అధికంగా వుండడంవల్ల పల్లెలలో విద్యార్థుల పరిణతి పలితాలు తృప్తికరంగా వుంటున్నాయని డిప్యూటీ సెక్రటరీ శ్రీ ఎం. బ్రహ్మానందం విశదీకరించారు.

దక్షిణ రైల్వే ఫైర్మెన్ సంఘ సభ్యులచే నిరశన వ్రతం

మధురై, జులై 6— సదరన్ రైల్వే ఫైర్మెన్ సంఘం మధురై డివిజన్ సభ్యులు నిన్నటి నుంచి రెండు రోజులపరకు నిరాశన వ్రతం ప్రారంభించారు. నిరశన వ్రతంతో పాటు డ్రైవర్లు,ఫైర్మన్లు కలసి మొత్తంమీద చాలామంది "జబ్బు"గా వున్నట్టు తెలియజేశారు.

తమ కోర్కెలను అమలుపరచనందుకు నిరసనగా వీరు ఈ నిరశన వ్రతం ప్రారంభించారు.

జూదం నేరంపై పోలీసుల అరెస్టు

న్యూఢిల్లీ, జులై 6— జూదం ఆడిన నేరారోపణపై ఇక్కడ పదకొండు మంది పోలీసులను అరెస్టు చేశారు.

న్యూ పోలీసు లైన్స్‌లో ఒక కానిస్టేబుల్ ఇంటిలో మొన్న రాత్రి ఈ అరెస్టులు జరిగినవి.

నిన్న వారికి మేజిస్ట్రేట్ బెయిల్ మంజూరు చేశారు. అరెస్టు అయిన వారందరు ప్రాసిక్యూషన్ హత్రమే గాక, పోలీసు శాఖ తీసుకునే డిపార్ట్‌మెంటు చర్యను కూడా ఎదుర్కొనవలసి వున్నదని పోలీసులు తెలియజేశారు.

ఒక అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఒక హెడ్ కానిస్టేబుల్, ఆరుగురు కానిస్టేబుల్స్, ముగ్గురు సాయుధ పోలీసు సిబ్బంది అరెస్టయినవారిలో వున్నారు. అరెస్టయిన తర్వాత వారిని కింగ్స్‌వే శిబిరం లాక్‌అప్‌లో నిర్బంధించారు. అక్కడ వారి యూనిఫారాలను కూడా తొలగించారు.

రాబర్ట్ కెనెడీ హత్యకు కుట్ర

తెలుసుకున్న యువకుడు విచిత్ర స్థితిలో మృతి

సియుడాడ్ జుయారెజ్ (మెక్సికో)జులై 6— సెనెటర్ రాబర్ట్ కెనెడీ హత్యకు పుండు కుట్ర జరిగిందని, అది తనకు తెలుసునని అన్న ఒక యువకుడు మొన్నరాత్రి ఇక్కడ ఒక డిటెన్షన్ సెల్‌లో ఉరితీసికొని పుండిగా కనుగొన్నట్టు పోలీసులు చెప్పారు.

అతడు సెల్‌లో ఉపయోగించిన దుస్సటి ముక్కలు మెడకు కట్టివేయబడి వ్రేలాడుతున్నట్టు పోలీసులు తెలియజేశారు.

అమెరికన్ మెక్సికన్ సంతతి వాడైన 17 సంవత్సరాల క్రిస్పిన్ క్యూరియెల్ గాంజేలిని సెనెటర్ కెనెడీ హత్యచేయడానికి కుట్ర విషయాన్ని తన డైరీలో వ్రాసిన సందర్భంగా నిర్బంధంలో వుంచారు. ఈ డైరీ ఇక్కడి ఒక వీధిలో దొరకగా, దానిని పోలీసులకు అందజేయడం జరిగినది.

ఈ యువకునికి హంతకుడుగా చెప్పబడుతున్న సిర్హాన్ తెలుసునని, హత్యకు కొద్ది రోజులముందు సిర్హాన్‌ను ఈయువకుడు లాస్ ఏంజెల్స్‌లోని ఒక గ్రంథాలయంలో కలుసుకొన్నాడని చెప్పబడుతున్నది.

మావో అనుకూల, ప్రతికూల వర్గాల సాయుధ కలహాలు

టోక్యో, జులై 6—

చైనాలో అల్ప సంఖ్యాకుల స్వతంత్ర ప్రతిపత్తి ప్రాంతాలలో ఇంకా మావో అనుకూల, ప్రతికూల వర్గాల మధ్య సాయుధ సంఘర్షణలు కొనసాగుతునే వున్నాయని మాస్కో రేడియో నిన్న పేర్కొన్నది.

కల్లోలిత ప్రాంతాలలోని ప్రజలు ప్రాంతీయ అధికార శాఖలలో అల్పసంఖ్యాక జన నాయకులను నియమించవలసిందిగా పీకింగ్ అధికారులను కోరుతున్నట్టు జపాన్ భాషలో ఇక్కడ జరిగిన ఒక ప్రసారంవలన తెలుస్తున్నది.

టిబెట్ రాజధాని లాసాలో మావో వర్గాలకు అల్పసంఖ్యాక ప్రజానీకానికి నడివీధులలో సంఘర్షణలు గత జూన్‌లో జరిగాయని, సైన్యం, సంఘర్షణలను అదుపులో పుంచలేకపోయిందని ఆ ప్రసారం వివరించింది.

ఇటువంటి పోరాటాలే టిబెట్, మంగోలియా నికియాంగ్ - యుగర్ క్వాంగ్సి, ఉత్తరవియత్నాం సరిహద్దు రాష్ట్రంలోని అల్పసంఖ్యాకుల స్వయం ప్రతిపత్తిగల ప్రాంతాలలో ఇంకా కొనసాగుతున్నట్టు తెలుస్తున్నది.

కుక్ కౌంటీ జైలులో ఖైదీల తిరుగుబాటు

ఆయుధాల స్వాధీనం

చికాగో, జులై 6— జైలు నుంచి పారిపోవడానికి పలుమార్లు యత్నం తరువాత తాము స్వాధీనపరచుకొన్న పిస్టల్స్ రైఫిల్స్, ఖైదీలు ఇతర ఆయుధాలతో పేరుగల జైలు గార్డులను బందీలుగా చేశారు.

ఈ సంఘటన కుక్ కౌంటీ జైలులో నిన్న ఉదయం జరిగింది

మొత్తం ఎనిమిది మంది ఖైదీలు గార్డులను బందీలుగా పట్టుకొన్నారు.

వందమంది పోలీసులు ఖైదీలను పట్టుకొనడానికి ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వున్నారు.

ఢిల్లీలో ప్రఖ్యాత చరిత్రకారుని మృతి

న్యూఢిల్లీ, జులై 6— ప్రఖ్యాత చరిత్రకారుడు చిత్రకళావిమర్శకుడుడాక్టర్ చార్లెస్ పాత్రీ నిన్న ఇక్కడ మరణించారు.

ఆయన వయసు 69 సంవత్సరాలు ఆయనకు భార్య కుమారుడు వున్నారు.

ఎగుమతులకై స్వేచ్ఛగా బియ్యం కొనుగోలు

అనుమతించబోమని మంత్రి వివరణ

దీనివల్ల ధరలు పెరగగలవని అసెంబ్లీలో శ్రీ వి. బి. రాజు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 6—

రాష్ట్రేతర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి వర్తకులు స్వేచ్ఛగా బియ్యం కొనుగోలుకు అనుమతించాలనే సూచనను సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు త్రోసిపుచ్చారు.

డి. ఎఫ్ సభ్యుడు శ్రీ రాజ రామనాథం ఈ సూచనను నేడు అసెంబ్లీలో చేశారు.

ఇందుకు అనుమతిస్తే బియ్యం ధర పెరగ గలదని మంత్రి అన్నారు.

స్వేచ్ఛగా బియ్యం కొనుగోలుకు అనుమతిస్తే రెండవ పంటకు సంబంధించి హెచ్చు నిల్వలు ఎగుమతి చేయడం సాధ్యపడగలదని శ్రీ రాజ రామనాథం సూచించారు. ఈ అభిప్రాయంతో మంత్రి ఏకీభవించలేదు.

ఈ సంవత్సరం అక్టోబర్ నెలాఖరుకు నాలుగు లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేయవలసి వుందని మంత్రి వివరించారు. ఇంతవరకు రెండున్నర లక్షల టన్నుల బియ్యం ఎగుమతిచేయడం జరిగింది.

పంచదార కొరత

పంచదార కొరతకు సంబంధించిన ప్రశ్నలకు మంత్రి జవాబు చెబుతూ, రాష్ట్రానికి కోటా హెచ్చించడానికి కేంద్రం నిరాకరించిందని, మన రాష్ట్రానికి కోటా హెచ్చిస్తే మిగిలిన రాష్ట్రాలు కూడా అదే విధంగా కోరగలవని కేంద్రం వివరించిందని అన్నారు. శ్రీ స్వర్ణ చేమయ్య, శ్రీ అహమ్మద్ హుస్సేన్ పంచదార కొరతను గురించి ప్రశ్నించారు.

పంచదార కంట్రోలును పాక్షికంగా తొలగించడంలో ఈ సంవత్సరం హెచ్చు చిక్కులు ఏర్పడినవని మంత్రి అన్నారు.

అయితే పచ్చేసీజన్‌నుంచిపరిస్థితిమెరుగు పడవచ్చునని మంత్రి వివరించారు.

శ్రీపతి జయప్రద అడిగిన ప్రశ్నకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జవాబుచెబుతూ,విజయవాడలోని డి. ఎమ్. ఎస్. కోర్సును ఈ సంవత్సరం నుంచి రద్దుచేస్తున్నట్టు తెలిపారు.

శ్రీ వేముల కూర్మయ్య, శ్రీ వాడపల్లి అడిగిన ప్రశ్నలకు జవాబుచెబుతూ ఇటీవల రాష్ట్రంలో అసిస్టెంట్ సర్జన్సులుగా ఎన్నిక చేసిన 600 మంది ఎం. బి. బి. ఎస్, అభ్యర్థులలో 24 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారని తెలిపారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, నూజివీడు పట్టణంలో పైలేరియా ప్రబలినట్టు ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని, ఈ అభ్యర్థనపై ఈ విషయంలో పథకం సిద్ధంచేసి తనకు పంపవలసిందిగా జిల్లా వైద్యాధికారిని ఆదేశించనని మంత్రి వివరించారు. నూజివీడు ఆసుపత్రికి 48,000 హెప్రాజెన్ బిళ్ళలను సప్లయిచేశారు.

శ్రీ శంకరాచార్య వరంగల్లు రాక

పౌరులతో చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, జులై 6— శ్రీ కాంచీకోటి శంకరాచార్య మొన్న ఇక్కడకు వచ్చిన సందర్భంగా సామాన్య ప్రజలు ఆయన సందర్శనానికి, సందేశానికి అధికంగా ఆసక్తిని కనబరచారు. అడిటర్లు, షాపు కార్మికులు ప్రత్యేక శ్రద్ధను చూపారు.

అయితే, కొందరు వీరికి ఆసక్తి పీఠం కాదని లెక్కచేయనట్టు తెలుస్తున్నది.

ఆర్యసమాజంవారు వీరి కార్యక్రమాలను విమర్శిస్తూ చిన్నపు నోటీసులను పంచిపెట్టారు.

నగరంలోని మేహాపులలో మతాధిపతులు, పీఠాధిపతుల ఉనికివల్ల సాంఘిక, సామాజిక మానసికమైన ప్రయోజనాలపట్ల చర్చలు జరుగుతున్నాయి.

రజకజన సేవా సహకార సంఘం

నూతన కార్యవర్గ ఎన్నికలు

విజయవాడ, జులై 6— విజయవాడ పట్టణ రజకజన సేవా సహకార సంఘ సర్వసభ్య సమావేశం గత నెల 30వ తేదీన శ్రీ చింపినాడ మీరయ్య అధ్యక్షతన జరిగినది.

శ్రీ కడుమూరి సాంబయ్య సభను ప్రారంభించారు.

శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు వార్షిక నివేదికను చదివారు.

శ్రీ సోంపల్లి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

ఈ దిగువ వారు 1968-69 సంవత్సరానికి కార్యనిర్వాహకవర్గం సభ్యులుగా ఎన్నికైనారు:

అధ్యక్షులు: శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు. ఉపాధ్యక్షులు: శ్రీ సోంపల్లి సుబ్బారావు, శ్రీ యుతులు పోతార్లక సీతారామయ్య, గజ్జలకొండ నాగయ్య, మైసంపూడి తాతయ్య, వెంకటాపు భద్రాద్రి, నీలాపు బాలయ్య ప్రభృతులు డైరక్టర్లుగా ఎన్నికైనారు.

"ఆంధ్రప్రదేశ్ ఫిషర్‌మెన్స్ ఫెడరేషన్"

స్థాపనకు సన్నాహాలు

హైదరాబాద్, జులై 6— ఇటీవల ఇక్కడ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక ముఖ్య కార్యకర్తల సమావేశం శాసనసభ్యులు శ్రీ పెద్దింగారు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగినది.

అగ్నికుల క్షత్రియులు, గంగపుత్రులు, ఓడ బలిజలు, జాలరులు, బెస్తలు, నైలీలు, పడేలు మొదలయినవారి సంఘాలు సంఘటిత పరచి, రాష్ట్ర స్థాయిలో "ఆంధ్రప్రదేశ్ ఫిషర్‌మెన్స్ ఫెడరేషన్"ను నెలకొల్పి వీరి సభ్యులపట్ల కృషి సల్పడానికి ఈ కింది సభ్యులతో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

కన్వీనరు: శ్రీ మల్లాడిస్వామి, సభ్యులు: సర్వశ్రీ పెదకింగు లక్ష్మణరావు,జె.దుర్గయ్య, పి. ఎల్. పాపయ్య ఎం. బి. వర్మ, బి. రాజయ్య, కొమర శంకర నారాయణ. నాల్లు అప్పలరాజు, భీమనలోయిన సుబ్బయ్య, జంపా లక్ష్మయ్య.

వామపక్షాల సదస్సు

త్వరలో బెంగళూరులో జరిగే సూచన

యు. పి., బీహార్, పశ్చిమ బెంగాల్ మధ్యంతర ఎన్నికల కనీస కార్యక్రమం రూపొందించే అవకాశం

బెంగుళూరు, జులై 6—

ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్‌లలో మధ్యంతర ఎన్నికలలో కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపై పోటీ చేయడం గురించి చర్చించేందుకు త్వరలో ఇక్కడ పి. ఎస్. పి., ఎస్.ఎస్.పి., కమ్యూనిస్టు పార్టీ, భారతీయ క్రాంతిదళ్ ప్రతినిధుల సదస్సు జరగగలదు.

ఈ విషయం ప్రజా సోషలిస్టు పార్టీ కర్నాటక విభాగం అధ్యక్షులు శ్రీ ఎం. శివప్ప (ఎం. ఎల్. ఎ) నేడు వెల్లడించారు.

బెంగుళూరులో జరగబోయే సదస్సు "చరిత్రాత్మకమైనది"గా ఆయన అభివర్ణించారు.

ఈ సదస్సులో మిశ్రమ ప్రభుత్వాల అనుభవాల దృష్ట్యా కనీస కార్యక్రమం రూపొందించడం జరగగలదని ఆయన అన్నారు.

ఇందుపల్లిలో భారీ వర్షం

పొలాలు జలమయం

ఇందుపల్లి, జులై 6— కృష్ణాజిల్లా ఇందుపల్లి ప్రాంతంలో గత నాలుగు రోజుల నుంచి కురిసిన భారీవర్షంవల్ల పల్లపుపొలాలు జలమయమయాయి. ఇంతవరకు ఉడ్చిన వాటిలో లేతమడులు దెబ్బతింటాయని రైతులు ఆందోళనపడుతున్నారు.

కొన్ని పొలాలు పైరు చివరలు కూడా కన్పించక పూర్తిగా మునిగిపోయాయి.

కొన్ని పొలాలకు కాల్వనీరు అవసరం లేకనే పర్షపునీటితోనే దుబ్బులకు పనికి వచ్చాయి.

కృష్ణా జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం

ఆరుగురు అభ్యర్థుల మధ్య పోటీ: నేడే పోలింగు

విజయవాడ, జులై 6— ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి ఉపాధ్యాయులు, పట్టభద్రుల నియోజకవర్గాలకు జిల్లాకలు సర్కారు జిల్లాలలో ఏడవ తేదీన జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత శాసన మండలికి ఈ నియోజకవర్గాల నుంచి 1958 లోను, 62 లోను రెండు సార్లు జరిగాయి. ఇది మూడవ ఎన్నిక. ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగినది.

1958 లో శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు మొత్తం లుగు స్థానాలు వుండేవి. 62 నాటికి కృష్ణాజిల్లాకు ప్రత్యేకంగా స్థానాన్ని కేటాయించారు.

కృష్ణాజిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఆరుగురు అభ్యర్థులు — సర్వశ్రీ ఎం. వి. కృష్ణరావు, కొల్లూరి కోటేశ్వరరావు, ఎ. పూర్ణచంద్రరావు, బి. రత్నఫ్రాన్సిస్, డి. వెంకటేశ్వరరావు, పి. శ్రీరామమూర్తి పోటీ చేస్తున్నారు.

పులక్ పేటలో స్త్రీ మానభంగం

అయిదుగురి అరెస్టు

హైదరాబాద్, జులై 6—పులక్ పేట ప్రాంతంలో 35 సంవత్సరాల స్త్రీని మానభంగం చేశారనే ఆరోపణపై పోలీసులు నేడు అయిదుగురిని అరెస్టు చేశారు.

గతరాత్రి ఆమె ఇంటికి వస్తూఉండగా బలవంతంగా ఎత్తుకుపోయి అందులో ఇద్దరు ఆమెను చెరచినట్టు చెప్పబడుతున్నది. ఆమె కూరగాయలు అమ్ముకునే ఆమె అని తెలుస్తున్నది.

నిందితులు ఇద్దరిలో ఒకతను ఇటీవల బోటర్ లాటీచేసిన కేసులో అరెస్టు చేయబడి ఇటీవల బెయిలుమీద విడుదల అయినట్టు తెలుస్తున్నది.

గుంటూరు జిల్లాలో అధికాహారోత్పత్తి

కలెక్టరు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జులై 6— జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మొన్న ఇక్కడ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో గత సంవత్సరం కంటె ఈ ఏడు గుంటూరు జిల్లా 87 పంటలు అధికోత్పత్తిని సాధించినదని, నిరుడు రాబీపంట 3,00,625టన్నులు కాగా, ఈ సంవత్సరం అదనంగా 2,61,181 టన్నులు పండినదని, కృష్ణా డెల్టాలో అదనంగా ఒకటిన్నర లక్షల ఎకరాలకు రెండవ పంటకు నీటిని సరఫరా చేయడంవల్ల, నాగార్జునసాగర్ ప్రాజక్టు కింద నాలుగున్నర లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చినందువల్ల ముఖ్యంగా రసాయనిక ఎరువుల వాడకం వల్ల ఈ అధికోత్పత్తిని సాధించగలిగామని వివరించారు.

జిల్లా డెవలప్‌మెంటు బోర్డు సహకార రంగంలో ముప్పైన్నడు లేని విధముగా రైతులకు విరివిగా ఋణాలను పంజూరు చేయడం, ఇప్పటికి బకాయిలను 91 శాతం వసూలు చేయడం జరిగినదని, అధికార బృందాల సమష్టి కృషివల్ల జిల్లాలోని 988 సహకార సంఘాలలో 645 సంఘాలు తిరిగి అప్పులను తీసికొనే అర్హతను సంపాదించాయని, గత సంవత్సరం 4,449 మంది సభ్యులయితే,ఈఏడు 7,285మంది సభ్యులను చేర్చుకోవడం జరిగినదని అయన విపులీకరించారు.

"భూమి తనఖా బ్యాంకు ద్వారా స్వల్ప, మధ్య, దీర్ఘకాల అప్పులు కింద 875 లక్షల రూపాయలను ఇవ్వడం జరిగినది.

"ప్రభుత్వపు వివిధ శాఖల ఆధ్వర్యాన జిల్లాలో దుర్భిక్ష నివారణ కార్యక్రమాల కింద 21 లక్షలను ఖర్చు చేయడం జరిగినది. చాలా కాలం నుంచి నిలిచిపోయి వున్న గుంటూరు చానల్ స్కీముపను దుర్భిక్ష నివారణ పథకం కింద చేపట్టాడు ఇప్పటికి అయిదున్నర లక్షలకుపైగా ఖర్చు పెట్టడంకూడా జరిగినది. వచ్చే అక్టోబరులో మరి పది లక్షలను ఖర్చుపెట్టగలము.

"గత ఏడు సంవత్సరాలలో ఎన్నడు పనులు చేయనంతగా భూమి శిస్తు సవరణ ఈ సంవత్సరం 2.25 కోట్లకు పనులు చేశాం' అని శ్రీ వెంకటరత్నం చెప్పారు.

తాడికొండలో సంస్కృతాంధ్ర కళాశాల

స్థాపనకు శ్రీ గోగినేని కనకయ్య కృతనిశ్చయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జులై 6— తాడికొండలో శ్రీ వెల్లంకి వెంకటప్పయ్య హైస్కూలుకు అనుబంధ సంస్థగా శ్రీ గోగినేని కనకయ్య సంస్కృతాంధ్ర కళాశాలను ఈ నెలలోనే ప్రారంభించడానికి చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు.

యూనివర్సిటీ కమిషన్ కూడా వచ్చి పరిశీలించి వెళ్ళడం జరిగినది.

కావలసిన ఏర్పాట్లకై శ్రీ గోగినేని కనకయ్య బాధ్యతవహించి అవిరళ కృషి చేస్తున్నారు.

బందరులో నాటకాల ప్రదర్శనం పోటీలు

బందరు, జులై 6—స్థానిక శ్రీ గణేష్ నాటక కళా సమితి ఆధ్వర్యాన వచ్చేనెల 27వ తేదీనుంచి సాంఘిక నాటకాల ప్రదర్శనం పోటీలను నిర్వహిస్తారు.

ఉత్తమ ప్రదర్శనకు 219 రూపాయల నగదు బహుమతి, వెండిషీల్డు,డిప్లోమాలు ప్రదర్శనకు 116 రూపాయల నగదు, వెండిషీల్డు బహూకరిస్తారు.

దరఖాస్తులు ఈ నెల 25వ తేదీనాటికి శ్రీ వి. వి. రత్నం, ఆర్గనైజింగ్ సెక్రటరీ, గణేష్ నాటక కళా సమితి, పాట్కురోడ్డు, బందరు, కృష్ణాజిల్లా" చిరునామాకు పంపవచ్చు.

కాకినాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింది పనులు చేయుటకు కాకినాడ మునిసిపాలిటీ సెక్రటరీవారి నీలుచేసిన టెండర్లు 27 వ తేదీ జులై 68 సాయంత్రం మూడు గంటల వరకు కోరబడుతున్నవి. అదేరోజు సాయంత్రం మూడున్నర గంటలకు టెండర్లు తెరవబడును.

టెండరు డాక్యుమెంట్లను కాకినాడ మున్సిపల్ ఇంజనీరింగ్‌వారి నుండి 26 జులై 68 తేదీ సాయంత్రం నాలుగుగంటలవరకు, ప్రతిపనికి విడుగా నూచించబడిన ధరలను చెల్లించి పొందవచ్చును. టెండరు డిపాజిట్‌లను కాకినాడ మున్సిపల్ ట్రెజరీలో జులై 26 వ తేదీనాగాని అంతకుముందుగానాగి సాయంత్రం నాలుగు గంటలవరకు చెల్లించవచ్చును. రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుండి వచ్చిన టెండర్లనే పరిశీలించడం జరుగుతుంది.

ప. నెం.	పనిపేరు	ఎస్టిమేట్ మొత్తం	టెండరు డిపాజిట్	టెండరు దాఖ్యుమెంట్ ధర
1	2	3	4	5
1.	కృష్ణమూర్తి స్ట్రీట్‌నుండి బసివిరెడ్డి స్ట్రీట్ వరకు లచ్చిరాజా స్ట్రీట్‌ను నిర్మించుట	13,500	రు. 675	రు. 4—06
2.	నాగుల కొండలవారి స్ట్రీట్‌నుండి రంగయ్య నాయుడు స్ట్రీట్ జంక్షన్ వరకు కొత్తవారి సందులో "సి. సి. రోడ్డును 3" మందంలో నిర్మించుట	10,200	510	4—06
3	కాపరేటివ్ సెంట్రల్ బ్యాంకునుండి రాజారావు మోహనరాయ్ స్ట్రీట్ వరకు జవహర్ స్ట్రీట్‌కు B.T. ఉపరితలాన్ని బాగుచేయడం	10,300	515	4—06

(సం) ఎన్. నరసింహారావు,
సెక్రటరి.

వర్గీకృత ప్రకటనలు

గురుకులము

జయభారతి విద్యా నికేతన్ — మంగళగిరి

1 వ తరగతి నుండి మెట్రిక్ వరకు — సంస్కృత 2 తరగతులు. ప్రభుత్వ ప్రణాళిక—పృత్తి శిక్షణంచే దోధన. హాస్టలు వసతి గలదు. సీట్లు పరిమితం. త్వరపడండి.

రావలెను

1969 సంవత్సరపు క్యాలెండ

ప్రయివేట్ విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాలు

ఎలక్ట్రిసిటీ బోర్డు స్వాధీనం చేసుకొన గలదని మంత్రి శ్రీ వి. బి. రాజు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 6—

రాష్ట్రంలోని ప్రయివేట్ విద్యుదుత్పాదక కేంద్రాల సన్నిటిని చేపట్టడమన్నది రాష్ట్ర విద్యుత్ బోర్డు అభిమతమని రెవిన్యూ మంత్రి శ్రీ వి బి. రాజు నేడు శాసనసభలో తెలియ జేశారు.

సభ అమోదించిన "విద్యుచ్ఛక్తిపై పన్ను (విస్తరణ సవరణ) బిల్లు 1968"పై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ అయన ఆ ప్రకటన చేశారు.

ఆంధ్రప్రాంతంలో ప్రస్తుతం అమలులో వున్న మూలధన్నం తెలంగాణా ప్రాంతానికి కూడా విస్తరింప జేయడానికి ఈ బిల్లు అవకాశం కలుగజేస్తుంది. విద్యుత్‌ను ఖరీదుకు ఇతరులకు సరఫరా చేసే ప్రయివేట్ ఉత్పాదక కేంద్రాలపై పన్నులు విధించే అవకాశాలను అధికారాలను ఈ బిల్లు ప్రభుత్వానికి దత్తం చేస్తుంది. ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో అటువంటి విద్యుదుత్పాదక కేంద్రాలు రెండే రెండు వున్నాయి. ఒకటి సింగరేణీ కాలరీస్ కొత్తగూడెంవారికి సంబంధించినది. రెండవ కేంద్రం సిరిపూర్‌లోని కాగజ్‌నగర్ వారికి చెందింది. ఈ కేంద్రాలపై ప్రభుత్వం పదివేల వారిక ఆదాయం రావచ్చునని అంచనా వేసింది.

రాష్ట్రానికి అనువర్తింప జేసేటప్పుడు యాక్ట్‌లో కొన్ని సవరణలు చేయడానికి కొంత అవకాశం వున్నదని శ్రీ వి. బి. రాజు వివరించారు.

క్లుప్తంగా జరిగిన ఈ చర్చలలో మొత్తం విద్యుత్‌శాఖనే జాతీయం చేయాలని పలువురు సభ్యులు సూచించారు.

వ్యవసాయపు పనులకు సరఫరా చేసే విద్యుత్తుపై ఎక్కువ సుంకాలు విధిస్తున్నట్టు ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న ఆరోపించారు.

తరచు విద్యుత్ ప్రసారంలో జరుగుతున్న అవరోధాల విషయమై విద్యుత్ బోర్డును శ్రీ ప్రగడ కోటయ్య, తదితర సభ్యులు విమర్శించారు. ఈ ప్రసారదోషాలు పరిశ్రమలకు విపరీతనష్టాలను కలుగజేస్తున్నాయని వారన్నారు. శ్రీయుతులు వి. సి. కేశవరావు (కాం) పూల సుబ్బయ్య (మిత) గారలుకూడా చర్చలో పాల్గొన్నారు.

నిన్న అసంపూర్ణంగా చర్చించిన "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్థలాల (అనధికార యతంగా ఆక్రమించుకున్న వారిని తొలగించుట) బిల్లు"ను నేడు సభ అమోదించింది.

మాస్కోలో ప్రెసిడెంట్ నాసర్

సోవియెట్ నాయకులతో మూడవ దఫా చర్చల కొనసాగింపు

మాస్కో, జులై 6— అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ నేడు సోవియెట్ నాయకులతో మూడవ దఫా చర్చలు ప్రారంభించారు. నాసర్ మాస్కో సందర్శనం వల్ల పశ్చిమ ఆసియా సమస్య శాంతియుత పరిష్కారానికి కొన్ని ప్రతిపాదనలు జరగవచ్చునన్న ఆశలు అడియాశలైన తరుణంలో ఈ చర్చలు జరుగుతున్నవి.

లెనిన్ సమాధిపై పుష్పగుచ్ఛం పుంచిన తర్వాత సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్, ప్రధాని కోసిగిన్, ప్రెసిడెంట్ పడ్‌గోర్నీలతో నాసర్ చర్చలు జరిపారు.

ఇజ్రాయెల్‌పై నాసర్ నిన్న పెద్దఎత్తున దాడిచేయడంతో ఈ చర్చలలో పశ్చిమ ఆసియా సమస్య పరిష్కారానికి కొత్త ప్రతిపాదన జరగగలదనే ఆశాభావం సన్నగిలింది.

క్రెమ్లిన్‌లో నిన్నరాత్రి జరిగిన విందు సందర్భంలో నాసర్ ప్రసంగిస్తూ పశ్చిమ ఆసియా సమస్యపై గతనవంబరులో భద్రతా సంఘం చేసిన తీర్మానాన్ని కూడా విశితంగా విమర్శించారు.

ఈ తీర్మానాన్ని అప్పుడు సోవియెట్ యూనియన్ బలపరచింది.

అయితే నాసర్ నిన్న తన ప్రసంగంలో ఈ తీర్మానం అస్పష్టమైనదని, అసంతృప్తికరంగా వున్నదని విమర్శించారు.

తెలంగాణా కౌలుదారీ చట్టం

47 ఏ సెక్షన్ తొలగింపుకు పలువురి సమర్థన

హైదరాబాద్, జులై 6—హైదరాబాద్ కౌలుదారీ చట్టంలోని 47 వ నిబంధనను తొలగించాలని కోరుతూ శ్రీ వాపాలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నిన్న అసెంబ్లీలో చర్చజరిగింది.

ఈ బిల్లును శ్రీ గోవర్ధనరెడ్డి మినహా మిగిలిన తెలంగాణా సభ్యులందరూ బలపరచగా ఆంధ్రకు చెందిన సభ్యులు వ్యతిరేకించారు.

ధనవంతులు ఎక్కువ భూమి కొనుగోలు చేయకుండా చిన్న రైతులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ అవసరమని పేర్కొంటూనికి ఆంధ్ర సభ్యులు వ్యతిరేకత తెలిపారు.

47 వ సెక్షన్‌ను తొలగించాలని శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య కోరారు.

డెమొక్రాటిక్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ టి. పుచుపోతులరావు ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నేడు చర్చ జరిగింది.

ఆంధ్రప్రాంతం భూకమతాల పరిమితి చట్టాన్ని తెలంగాణాకు వర్తింపచేసినందువల్ల 47 వ సెక్షన్‌తోసహా హైదరాబాద్ కౌలుదారీ చట్టంలోని 5, 6 అధ్యాయాలు అనవసరమని అయన వాదించారు.

శ్రీ గోగినేని సత్యనారాయణరావు (కాంగ్రెసు) ఈ బిల్లునుగట్టిగా సమర్థిస్తూ సెక్షన్ 47 ను వెంటనే తొలగించాలని కోరారు. ఈ సెక్షన్‌వల్ల తెలంగాణాలో రైతులు పెక్కు చిక్కులకు గురిఅవుతున్నారని. అధికారులలో అవినీతి పెరుగుతున్నదని అయన అన్నారు.

సెక్షన్ 47 కొనసాగింపువల్ల రైతులు ఎదుర్కొంటున్న చిక్కులను గురించి వివరిస్తూ భూమి కొనుగోలుకు అనుమతి నివ్వడంలో తహసీల్దార్ రైతులను పెక్కు చిక్కులకు గురిచేస్తున్నారని చెప్పారు.

47వ సెక్షన్ క్రింద "పైరవికాస్లు" (పనులు చేయించి పెడతామంటూ డబ్బు పుచ్చుకొనేవారు) మాత్రమే ప్రయోజనం పొందుతున్నారని శ్రీ డి. సత్యనారాయణ (డి. ఎస్) అన్నారు. ఈ సెక్షనను వెంటనే తొలగించాలని అయన కోరారు.

అమలుపరచడంలో విఫలమైనంత మాత్రాన 47వ సెక్షన్ తొలగించాలని కోరడంలో అర్థం లేదని పేర్కొంటూ ఈ బిల్లును శ్రీ ప్రగడ కోటయ్య (కాంగ్రెసు) వ్యతిరేకించారు. ఈ సెక్షన్ తెలంగాణా ప్రాంతంలో రైతుకు సహాయకారిగా వుండడానికి ఉద్దేశించినదని అయన అన్నారు.

ఆంధ్రలోని ధనవంతులు భూమిని కొనుగోలు చేయకుండా చిన్నరైతులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ అవసరమని శ్రీ కేశవరావు (కాంగ్రెసు) అన్నారు.

మూడవ పెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రం

నేడే బీహార్‌లో ప్రధానిచే ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 6 — భారత దేశంలో మూడవ పెద్ద థర్మల్ పవర్ స్టేషన్‌కు బీహార్‌లోని చంద్రపురంవద్ద ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆదివారం నాడు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ స్టేషన్‌లో నాలుగులక్షల ఇరవై వేల కిలో వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

దామోదర్ నది ఉత్తర కట్టకు ప్రక్కన పన్నెనిమిది వందల ఎకరాలలో ఈ థర్మల్ స్టేషన్‌ను నిర్మించారు.

సింగరేణి గని కార్మికుల ఇబ్బందులు

చర్చలకు ముఖ్యమంత్రి అంగీకరించినట్టు మజ్దూర్ సంఘ్ ప్రకటన

హైదరాబాద్, జులై 6— సింగరేణి గని కార్మికుల ఇబ్బందులను గురించి మజ్దూర్ సంఘ ప్రతినిధులతో వచ్చే సోమవారం నాడు చర్చించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని శాసనసభ్యుడు శ్రీ పానుగంటి వీర్వయ్య నేడు ప్రకటించారు. అందువలన మజ్దూరు సంఘ ప్రతినిధులు హాజరు కావాలని ఆ ప్రకటనలో అయన కోరారు.

మద్రాసులో అగ్నిప్రమాదాలు

అయిదు సందర్భాలలో 14 పూరిళ్ళు దగ్ధం

మద్రాసు, జులై 6—నగరంలో నేడు వివిధ ప్రాంతాలలో అయిదు స్వల్పమైన అగ్నిప్రమాదాల సంఘటనలు జరిగినట్టు వార్తలు అందినవి.

ఈ అయిదు ప్రమాదాలలోను మొత్తం 14 పూరిళ్ళు దగ్ధమైనట్టు అగ్నిమాపక దళాలు తెలియజేశాయి.

సెంట్రల్ జాతీయ సైనిక దళాలు జరిపిన దాడులలో రెండు వేలమంది కమ్యూనిస్టులను అరెస్టు చేసినట్టు జకర్తా వార్త.

ఫరక్కా బరాజ్ నిర్మాణ సమస్య

పాకిస్తాన్ రేడియో ప్రసారం

న్యూఢిల్లీ, జులై 6— ఫరక్కా బరాజ్‌కు సంబంధించిన పరిణామాలను పాకిస్తాన్ సహాయక దేశాల సంస్థ సభ్యులకు తెలియజేస్తున్నట్టు పాకిస్తాన్ రేడియో నేడు ప్రసారం చేసింది.

పశ్చిమబెంగాల్‌లో గంగానదిపై ఈ బరాజ్‌ను భారత ప్రభుత్వం నిర్మిస్తున్నది. ఇందుకు పాకిస్తాన్ అభ్యంతరం తెలియజేసింది.

ఈ సమస్యను గురించి, తూర్పు ప్రాంత నదుల జలాల పంపిణీని గురించి మంత్రుల స్థాయిలో చర్చలు జరగాలని పాకిస్తాన్ చేసిన ప్రతిపాదనకు భారతదేశం ఇంకా సమాధానం ఇవ్వలేదని ఆ రేడియో ప్రసారం చేసింది.

"ఆ సమస్యను గురించి ఉన్నతస్థాయిలో చర్చలు జరగాలని పాకిస్తాన్ కోరుతూఉంటే సాంకేతిక నిపుణుల స్థాయిలో చర్చలు కొనసాగించాలని భారతదేశం కోరుతున్నదా" నని కూడా ఆ రేడియో ప్రసారంచేసింది.

శ్రీ మురార్జీ వారణాసి ఆగమనం

వారణాసి, జులై 6— డిప్యూటీ ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

డివిజనల్ కమిషనర్, జిల్లా మెజిస్ట్రేట్ ఇతర ఉన్నతోద్యోగులు, ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలు అయనకు విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు. మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ రఘునాథ్‌సింగ్ కూడా వున్నారు.

విమానాశ్రయం నుంచి అయన బెనారస్ మహారాజా భవనానికి వెళ్ళారు. తరువాత అయన ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలోని పడావ్‌వద్ద సర్వేశ్వరి సమూహ్ సప్తమ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తారు. తిరిగి సాయింత్రం అయన అలహాబాద్ వెళతారు.

రాష్ట్రోద్యోగుల కరవు భత్యం పెంపుదల

మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

బొంబాయి, జులై 6 — మహారాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కరవు భత్యాన్ని పెంచింది.

ఇది గత ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

నే డిక్కడ జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం చేయబడింది. ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఈ విషయాన్ని పత్రికలవారికి తెలియజేశారు.

ఈ పెంపుదల మూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి 3.75 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుందని ఆయన చెప్పారు.

బొంబాయిలో చక్కెర ధర తగ్గుదల

బొంబాయి, జులై 6— బొంబాయిలో చక్కెర హోల్‌సేల్ మార్కెట్ ధర క్వింటాల్ 307 రూపాయలకు ఈ వారాంతంలో పడిపోయింది.

చక్కెరపై గత నవంబరులో పాక్షిక కంట్రోలు పెట్టిన తరువాత ఇంత తక్కువ స్థాయికి ఎప్పుడూ తగ్గలేదు. మామూలు రకం పంచదార చిల్లర ధర కిలో 3.25 రూపాయలకు అమ్ముతున్నారు.

గత నవంబరులో చక్కెరపై కంట్రోలు పాక్షికంగా తొలగించగానే ధర విపరీతంగా పెరిగిపోయింది. క్వింటాల్ 495 రూపాయల వరకు చెళ్ళి వర్షాకాలానికి ముందు 390 రూపాయలకు తగ్గింది. గత మాసంలో 350 రూపాయలకు తగ్గింది.

చక్కెర మిల్లుల యజమానులు, వ్యాపారస్తులు, చక్కెర ధర పడిపోకుండా చూడవలసిందని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భారతీయ మీనియేచర్ పెయింటింగ్స్

కొత్త తపాలా బిళ్ళలు వేయడానికి నిర్ణయం

న్యూఢిల్లీ జులై 6 —ప్రముఖ భారతీయ మీనియేచర్ చిత్రాలతో కొత్త తపాలా బిళ్ళలను తీసుకురావాలని తంతితపాలా శాఖ తలపెట్టింది.

వివిధ రంగులను ఒకేసారి అచ్చువేసే యంత్రాన్ని సంపాదించిన తరువాతఇదిసాధ్యమౌతుందని కేంద్రరవాణాశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడిక్కడ జాతీయ తపాలా బిళ్ళల ప్రదర్శన శాలకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఆ యంత్రం కొనుగోలుకు 16 లక్షల రూపాయల విదేశీ మారకద్రవ్యం అవసమవుతుందని. ఆ యంత్రాన్ని నాసిక్‌లోని ఫెక్యూరిటీప్రెస్‌లో ఏర్పాటుచేస్తారని అయన చెప్పారు.

"సమస్యల పరిష్కారానికి సహకరించండి"

పారిశ్రామికులకు శ్రీ మురార్జీ విజ్ఞప్తి

కలకత్తా, జులై 6— దేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా డెప్యూటీ ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు పారిశ్రామిక వేత్తలకు విజ్ఞప్తిచేశారు.

అఖిల భారత ఉత్పత్తిదారుల సంఘం పశ్చిమ బెంగాల్ శాఖ బోర్డు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ అయన పై విజ్ఞప్తి చేశారు.

మానవ కల్పితమైన, ప్రకృతి సిద్ధమైన ఇబ్బందులలో గత రెండు సంవత్సరాలుగా అన్ని రకాల ఇబ్బందులకు దేశం గురైందని

ప్రభుత్వంచేసిన పొరపాట్ల మూలంగా వచ్చిన ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, అదే విధంగా పారిశ్రామిక వేత్తలు, వాణిజ్య వర్గాల, వ్యవసాయ దారుల, కార్మికుల మూలంగా ఉత్పన్నమైన ఇబ్బందులను పరిష్కరించడానికి ఆ అయా వర్గాలు పూనుకోవాలని అయన చెప్పారు.

పరస్పర విశ్వాసం సహకారం ద్వారా మాత్రమే వీటిని పరిష్కరించగలమన్నారు

ప్రణాళిక విశిష్టంగాను, వాస్తవంగాను ఉండేందుకు వివిధ చర్యలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా అయన చెప్పారు.

ప్రభుత్వరంగంపై పన్నున్న విమర్శలను ప్రభుత్వం గమనించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆర్థిక మంత్రి చెప్పారు.

"ఎక్కువ ఉత్పత్తి ఖర్చు, తక్కువ కొనుగోలు శక్తి"పై ఉత్పత్తిదారులు లేవనెత్తిన సమస్యను గురించి ప్రస్తావించి, ప్రభుత్వ పన్నుల మూలంగానేనా అని ప్రశ్నించి, పన్నులు పనులు చేయకపోతే, పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం సహాయం చేయగలిగి ఉండేది కాదన్నారు.

ఖర్చులు తగ్గించే బాధ్యత యజమానులదని. ఈవిషయంలో మాంద్యం వచ్చినప్పుడు సహాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని అయన చెప్పారు.

పరిశ్రమలు అభివృద్ధి చెందనిదే దేశం సౌభాగ్యవంతం కాదని, అదే సమయంలో దేశంలో వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారనే విమర్శలో వాస్తవం లేదని అయన చెప్పారు.

ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారానే, "ప్రజల తక్కువ కొనుగోలు శక్తి"ని పెంచగుపరచడానికి వీలుపడుతుందన్నారు, అందుకు పరిశ్రమలు మరింతగా అభివృద్ధి కావాలన్నారు.

రష్యన్ నాయకులతో నాసర్ రహస్య చర్చలు

పశ్చిమ ఆసియా సమస్యపై అంగీకారం కుదరలేదట

మాస్కో, జులై 5— పశ్చిమ ఆసియా సమస్యపై సోవియెట్ నాయకులలో అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ జరిపిన చర్చలలో భేదాభిప్రాయాలు పొడసూపినట్టు సోవియెట్ అధికార వార్తా సంస్థ టాస్ సూచనప్రాయంగా తెలియచేసింది.

క్రెమ్లిన్‌లో నేటి ఉదయం జరిగిన చర్చలు నిర్మొహమాటంగా జరిగినవని అ వార్తా సంస్థ పేర్కొన్నది.

ఈ సమావేశంలో పశ్చిమ ఆసియా పరిస్థితి, సోవియెట్ ఈజిప్టు సంబంధాలు, తదితర అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించినట్టు టాస్ పేర్కొన్నది.

ఈ చర్చలలో రష్యా తరఫున సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నేవ్, ప్రధాని కోసిగిన్, ప్రెసిడెంట్ పడ్‌గోర్నీలు పాల్గొన్నారు.

అరబ్ రిపబ్లిక్ తరఫున ప్రెసిడెంట్ నాసర్, విదేశాంగమంత్రి మహమ్మద్ రియాద్, నేషనల్ అసెంబ్లీ స్పీకర్ అన్వార్ సదాత్ పాల్గొన్నారు.

"ప్రభుత్వం సొమ్ము పంపులపాలు"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5— గుంటూరు జిల్లా అడిగొప్పులలోని విత్తనాల క్షేత్రానికి 1966-67 లో రాష్ట్ర ప్రభుత్వం పదిహేడు వేల రూపాయల వ్యయంతో "స్ప్రింక్లర్ పైపు"లను కొన్నది. ఈ పంపులను హైదరాబాద్ నుంచి అడిగొప్పుల పంపడానికి రవాణా ఖర్చులు 14 వేల రూపాయలైనవి.

ఈ పంపులు గుంటూరుజిల్లా మాచెర్లలో లభిస్తుందగా, హైదరాబాద్‌లో ఎందుకు కొనవలసి వచ్చిందని అడిట్‌శాఖవారు ప్రశ్నించారు కాని, ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లోనే పంపులను కొన్నది.

శ్రీ యడ్లపాటి వెంకట్రావు అడిగిన ప్రశ్నకు బదులుగా మంత్రి తిమ్మారెడ్డి నేడు అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు.

శాసనసభలో రెండు అనధికార బిల్లులు

ప్రవేశపెట్టడానికి అనుమతి

హైదరాబాద్, జులై 5— రెండు అనధికార బిల్లులను ప్రవేశపెట్టడానికి శాసనసభ నేడు అనుమతి నిచ్చింది.

ఒక బిల్లు ధర్మపాల్ సంస్థను ఏర్పరచడానికి నిర్దేశించబడింది. రెండవ బిల్లు వ్యవసాయోత్పత్తులు, కోళ్ళ పెంపకాలకు సంబంధించిన బిల్లును సవరించడానికి సంబంధించినది.

ఈ రెండవ అనధికార బిల్లు మునిసిపల్ ప్రజలకు ఆరోగ్యం, దీపాల పనకులు కల్పించేందుకుగాను హార్కెట్టులపై అదనంగా పన్నులు విధించే సాధికారం మున్సిపాలిటీలకు కలుగజేస్తాయి.

ధర్మపాల్ బిల్లును శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రవేశపెట్టారు. రెండవ బిల్లును శ్రీ కె. గోవిందరావు (మితవాద) ప్రవేశపెట్టారు.

సభాహక్కుల సమస్య

రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనకు ప్రతిపక్షాల హర్షం

హైదరాబాద్, జులై 5— శాసనసభ లేక సభ్యుని హక్కుల విషయం చర్చించడానికి అన్ని పార్టీల నాయకుల, సీనియర్ శాసనసభ్యుల సమావేశం ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి చేసిన సూచనపట్ల రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్షం తన హర్షం వెలిబుచ్చింది.

సభాహక్కుల తీర్మానాన్ని స్పీకర్ విరాకరిస్తూ రూలింగ్ ఇచ్చిన వెంటనే, తన హక్కులకు భంగం కలిగిన సభ్యునికి పరిష్కారం ఏమిటి అనే విషయంపై చర్చ జరిగింది.

సభ్యుని హక్కు అంటే ఏమిటో స్పష్టం చేయమని ముఖ్యమంత్రి స్పీకర్‌ను కోరారు. శాసనసభలో అనేక సభాహక్కుల తీర్మానాలు వస్తున్నాయని, ప్రతిపక్షనాయకులతో ఈ విషయం చర్చించదగిందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ విషయం తాను పరిశీలిస్తానని స్పీకర్ తెలియజేశారు.

1968-69 లో 70 లక్షల చెట్లను నాటాలని పంజాబ్ అటవీ శాఖ నిర్ణయించినట్టు చండీఘర్ వార్త.

"నాగిరెడ్డి ఆరోపణలు పూర్తి అబద్ధాలు"

లెఫ్ట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుని ప్రకటన

హైదరాబాద్, జులై 5—పార్టీ నుంచి బహిష్కరించబడిన తీవ్రవాద నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి ఇటీవల చేసినట్టు చెప్పబడుతున్న ఆరోపణలను "ఎట్టి ఆధారాలు లేవని పూర్తి అబద్ధాలని" మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ నండూరి ప్రసాదరావు నే డిక్కడ ప్రకటించాడు.

తిరుగుబాటును సృష్టించడానికి పార్లమెంటు ఒక ఆయుధమని, మంత్రివర్గంలో పాల్గొనడం ద్వారా సాంఘిక మార్పులు తీసుకొనిరాగలమని, పార్టీ విశ్వసిస్తున్నట్టు శ్రీ నాగిరెడ్డి చెప్పారని శ్రీ నండూరి ప్రసాదరావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

తన ఆరోపణలను బలపరుస్తూ నాగిరెడ్డి పార్టీ డాక్యుమెంట్స్‌ను ఉదహరించలేక పోయారని, దానివల్ల అయన ఆరోపణలకు ఆధారాలు లేవని స్పష్టమౌతున్నదని శ్రీ ప్రసాదరావు పేర్కొన్నారు.

1964 నుంచి పార్టీలో విభేదాలు కలవని శ్రీ నాగిరెడ్డి చేసిన ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ పికింగ్ రేడియో ప్రసారాలకు ముందు అయన రాజకీయసిద్ధాంత సమస్యపై పార్టీలో విభేదించినవని చెప్పలేదని అన్నారు. భాషా సమస్యపై వచ్చిన చిన్న విభేదం పార్టీ చీలికకు దారితీస్తుందా? అని శ్రీ ప్రసాదరావు ప్రశ్నించారు.

ట్రాంబే ఎరువుల ఫ్యాక్టరీ విస్తరణ

అమెరికాచే 27.7 కోట్ల మేరకు సహాయం

న్యూఢిల్లీ, జులై 5— ట్రాంబే ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి నాలుగురెట్లు పెరగడానికి తోడ్పడే నిమిత్తం అమెరికా ప్రభుత్వం 27.7 కోట్ల మేరకు ఋణసహాయం చేయనున్నట్టు అమెరికా దౌత్యకార్యాలయం నేడు వెల్లడించింది.

ట్రాంబే ఫ్యాక్టరీ విస్తరణ 1971 నాటికి పూర్తి కాగలదని, అప్పుడు అది ఇండియాలో పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ కాగలదని అ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ఫ్యాక్టరీ ఏడాదికి అయిదు లక్షల ఎరువులు ఉత్పత్తి చేయగలదు. అప్పుడు ప్రపంచంలోనే ఇది పెద్ద ఫ్యాక్టరీ కాగలదు.

వింబుల్డన్ టెన్నిస్: రాడ్‌లావర్ ఘనవిజయం

సింగిల్స్‌ఫైనల్స్‌లో

వింబుల్డన్, జులై 5 — ఇక్కడ జరుగుతున్న వింబుల్డన్ పురుషుల సింగిల్స్ టెన్నిస్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియన్ అటగాడు రాడ్‌లావర్ నేడు మరొక ఆస్ట్రేలియన్ టానీ రోషీను 6-3, 6-4, 6-3 తేడాతో ఓడించి మూడవసారి సింగిల్స్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్నాడు.

మహిళల డబుల్స్ సెమీఫైనల్స్‌లో మిస్ ఫ్రాంకోయిస్ (ఫ్రాన్సు) మిసెస్ హోజాన్స్ (బ్రిటన్)లు మిసెస్ రాబిన్ లాయిడ్, మిస్ ఫ్రాన్సెస్ టెక్లీసన్ (బ్రిటన్) లను 6-1, 6-0 తేడాతో ఓడించారు.

"నా విగ్రహం ప్రతిష్ఠించ వద్దు"

తాను అనుమతి ఇవ్వనని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5 — "నా విగ్రహాన్ని ఎక్కడైనా ప్రతిష్ఠించడానికి నేను అనుమతించను" అని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు ఎకటించారు.

"ప్రగతి పథంలో భాగ్యనగరం" డాక్యుమెంటరీ చిత్రనిర్మాణానికి ప్రారంభోత్సవం చేసిన తరువాత, కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సభలో శ్రీ దేవేంద్రపురి గోస్వామి లేవనెత్తిన సమస్యకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి పై ప్రకటన చేశారు.

హైదరాబాద్‌లో తన విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి అనుమతి ఇచ్చిన విషయం వాస్తవమేనా? అని శ్రీ గోస్వామి ప్రశ్నించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ, శ్రీ బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని సుమారు 40వేల రూపాయల ఖర్చుతో నిర్మించాలని సూచించిందని, అందుకు కొందర్లు కూడా పిలిచారని అయన తెలియజేశారు.

అమెరికన్ జైలులో నీగ్రో నాయకుని నిరాహారదీక్ష

22 రోజులుగా కొనసాగింపు

ఒలెంపియా, జులై 5— కడచిన 22 రోజులుగా దరస్టన్ కౌంటి జైలులో నిరాహారదీక్ష వహించిన నీగ్రో హక్కుల నాయకుడు డిక్ గ్రిగరీ పీరసించినట్టు కన్పించాడు.

అయనను అనుమతికి లీడుబెళ్ళవలసిందిగా అధికారులు ఉత్తర్వుచేశారు. గ్రిగరీ కడచిన 22 రోజులుగా మంచినీరుమాత్రమే త్రాగుతున్నాడు.

"నా విగ్రహం ప్రతిష్ఠించ వద్దు"

తాను అనుమతి ఇవ్వనని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5 — "నా విగ్రహాన్ని ఎక్కడైనా ప్రతిష్ఠించడానికి నేను అనుమతించను" అని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు ఎకటించారు.

"ప్రగతి పథంలో భాగ్యనగరం" డాక్యుమెంటరీ చిత్రనిర్మాణానికి ప్రారంభోత్సవం చేసిన తరువాత, కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సభలో శ్రీ దేవేంద్రపురి గోస్వామి లేవనెత్తిన సమస్యకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి పై ప్రకటన చేశారు.

హైదరాబాద్‌లో తన విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి అనుమతి ఇచ్చిన విషయం వాస్తవమేనా? అని శ్రీ గోస్వామి ప్రశ్నించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ, శ్రీ బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని సుమారు 40వేల రూపాయల ఖర్చుతో నిర్మించాలని సూచించిందని, అందుకు కొందర్లు కూడా పిలిచారని అయన తెలియజేశారు.

ఫిలిమ్ పరిశ్రమలో తలఎత్తిన సంక్షోభం

స్పష్టమైన పరిష్కారం సాధ్యపడలేదని కేంద్ర రేడియో సమాచారశాఖా మంత్రి వెల్లడి

బొంబాయి, జులై 6—

చలన చిత్ర పరిశ్రమ సంక్షోభంపై కడచిన మూడు నెలలుగా జరుగుతున్న సంప్రతింపుల పర్యవసానంగా "స్పష్టమైన పరిష్కారం "సాధ్యపడలేదని కేంద్ర రేడియో సమాచారశాఖామంత్రి శ్రీ కె. కె. షా నిన్న ఇక్కడ తెలిపారు.

ఫిలిం పరిశ్రమ సంక్షోభం పరిష్కారానికి ప్రదర్శన కొరులలోను, సినీ కళాకారులలోను, నిర్మాతలలోను, డిస్ట్రిబ్యూటర్స్‌లోను సంప్రతింపులు జరిపినట్టు అయన తెలిపాడు.

"ఫిలింపరిశ్రమలో సంక్షోభం దాని ఆసంతర పరిస్థితిపై"జరిగిన గోష్ఠికి శ్రీ షా అధ్యక్షతవహిస్తూ సంతృప్తికరమైన పరిష్కారం సాధనకు అందరు సహకరించాలని అభ్యర్థించారు.

తాను వచ్చేఆదివారంనాడు మద్రాసు వెళుతున్నానని ఇదేవిషయం అక్కడ కూడా చర్చింపగలనని అయన అన్నారు.

విదేశాలలో ఇండియన్ చిత్రాలకు మార్కెటు వున్నదని, ఆ మార్కెట్లలో భారతీయ చిత్రాలకు స్థానం కల్పించవలసి వున్నదని అయన అన్నారు.

హైదరాబాద్ కేంద్రం నుంచి "అమాయకుడు" ప్రసారం

హైదరాబాద్, జులై 6—ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం రేపు(ఆదివారం) సాయంత్రం మూడుగంటలకు "అమాయకుడు" తెలుగు శబ్ద చిత్రాన్ని ప్రసారం చేస్తుంది.

విద్యుచ్ఛక్తిలేని 50 సమితి కేంద్రాలు

ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6— దాదాపు యాభై సమితి కేంద్రాలు, ఒక తాలూకా కేంద్రం విద్యుచ్ఛక్తి లేకుండా ఉన్నాయని శ్రీ వి. నిరంజన్‌రావు అడిగిన ప్రశ్న

కేరళలో వరదలు: వరిచేలకు ముంపు

తిరువేంద్రం, జులై 6—

కేరళలో పలు నదులు వరదలతో ఉప్పొంగిపోతున్నాయి. గత కొలది రోజులనుంచి అక్కడ ధారాపాతంగా వర్షాలు కురుస్తున్నాయి.

అనేక ప్రాంతాలలో పంటచేతికి వచ్చే వరి పైరు మునిగిపోయింది. రోడ్డు రాకపోకలు స్తంభించిపోయాయి.

మలబారు ప్రాంతంలోని పెక్కు నదులు, వాగులు పొంగి పొరలుతున్నాయి. మలాంపుజ మంగలం, మలబార్‌లోని తదితర ప్రాంతాలలో రిజర్వాయర్లలో నీరు నాలుగు రోజుల క్రితమే నిండిపోయినట్టు తెలుస్తున్నది.

కోకోడ్ జిల్లాలోనే ఎనిమిది వేల ఎకరాల వరి పంట వరదల పాలైంది. అయితే పంటకు వెంటనే వచ్చిన ప్రమాదం ఏమీ లేదు కాని, వాతావరణంలో మార్పు లేకుండా ఇలాగేవుంటే పంట దెబ్బతిన వచ్చును.

పట్టిపు తీరంలో వరకాలేవు రోడ్ నాలుగడుగుల లోతు నీటిలో మునిగివున్నట్టు తెలుస్తున్నది.

వైనాడ్ ప్రాంతంలో చిన్నచిన్న గండ్లు పీర్వడినట్టు తెలుస్తున్నది. అయితే వాహనాల రాకపోకలకు ఏమీ అవరోధం ఏర్పడలేదు.

కాలికట్ పట్టణం దిగువ ప్రాంతాలలో చెయ్యమంది జనాన్ని రక్షిత ప్రదేశాలకు తరలించారు.

గత సాయంత్రంవరకు బ్రహ్మాండమైన వర్షం కురుస్తునేవుంది. గత అరు రోజులు నుండి దంచిన మొత్తం వర్షం అయిదు వందల మిల్లీమీటర్లు.

కాలికట్ నదీమండలోని తిరుత్తియాడ్ వద్ద వరదలకు ఒక వ్యక్తి బలి అయినట్టు అధికార వార్త.

తాజా వార్తలనునరించి మలబార్ తీర ప్రాంతంలో ఇంకా వర్షాలు అవిరళంగానే కురుస్తున్నట్టు తెలుస్తున్నది.

కనీసం యాభై ఇళ్ళయినా ఈ వరదలకు ధ్వంసమైనట్టు తెలుస్తున్నది.

ఫారియార్ నదికి గంట్లుపడి పరిసరాలలో జనాన్ని ఇళ్ళను తడుపుతున్నది.

శ్రీశైలం, జులై 6— ఇక్కడి టూరిస్ట్ ఎయిర్ థియేటరులో రేపు సాయంత్రం 4-30 గంటలకు శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తి వ్రాసిన "సువర్ణాధ్యాయ" గ్రంథాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనరు శ్రీ కె. వాసుదేవరావు ఆవిష్కరిస్తారు.

వినిమయ వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 6—

వెండి 1 కిలోగ్రాము	523.00
10 గ్రాములు	5.25

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	260.00
పాలకొల్లులో	310.00
అమలాపురంలో	275.00

ధాన్యం (కొత్తవి)

అక్కుట్లు	49.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుట్లు	103.00
నెంబర్లు	115.00

అపరాలు

కందులు	88.00
మినుములు	105.00
పెసలు	100.00
శనగలు	84.00
వేరుశనగ నూనె	230.90

మహారాష్ట్ర మండల్ సమావేశం

హైదరాబాద్, జులై 6—రామ్‌కోట్‌లోని మహారాష్ట్ర మండల్‌లో అంతరధరతి అధ్వర్యాన రేపు జరిగే సమావేశంలో డాక్టర్ ఎమ్. ఆర్. కులకర్ణి మరాఠీ భక్తి సాహిత్యంపై ఒక పత్రం చదువుతారు.

సమావేశానికి ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహిస్తారు.

రైతులవద్ద పేరుకున్న పొగాకు, మిర్చి నిల్వలు

విడుదల ఏర్పాట్లు తక్షణమే చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

గుంటూరు, జులై 6—

రైతుల వద్ద అమ్ముడు కాకుండా పడివున్న మిర్చి, నాటు పొగాకు సరకులను అమ్మివేయడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా మిర్చి ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులు శ్రీ దరువూరి వీరయ్య నిన్న కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఇరవై వేల టన్నుల మిర్చి, పదిమూడు వేల టన్నుల నాటుపొగాకు అమ్మకం కాకుండా ఉత్పత్తిదారుల వద్ద పడివున్నట్టు ఆయన తెలియజేశారు.

గత నవంబరు నుంచి ఉత్పత్తిదారులు ఈ విషయమై ఆందోళనచేస్తూ కేంద్ర వాణిజ్యమంత్రికి, వ్యవసాయ మంత్రికి విజ్ఞప్తులు చేస్తున్నా ఫలితం నిష్క్రియాజనంగానే వుందని ఆయన పేర్కొన్నారు.

వ్యక్తిగతంగా కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్య ద్వారా విజ్ఞప్తి చేసినట్టు, జనవరిలో డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అండ్ స్టాటిస్టిక్స్ శ్రీ కె. పద్మన్నను వ్యవసాయ మంత్రిత్వ శాఖవారు యథాతథ పరిశీలన చేయవలసిందిగా పంపించాని, అడుగ వివరాలతో తన నివేదికను కేంద్రానికి సమర్పించారని శ్రీ వీరయ్య వివరించారు.

ఏప్రిల్‌లో కొంత కాలంపాటు ఫుడ్ కార్పొరేషన్ వారు మూడు వందల టన్నుల మిర్చిని కొనుగోలు చేశారని, ఇందువలన మిర్చి ధరలు స్వల్పంగా పెరిగాయని, అయితే త్వరలో క్వింటాలు 150 రూపాయలకు పడిపోయిందని ఆయన అన్నారు.

అవార్య రంగా పరిశీలించిన ప్రాతినిధ్యం దృష్ట్యా ఫుడ్ కార్పొరేషన్‌వారు 15 వందల టన్నుల మిర్చిని 13 లక్షల కిలోల పొగాకును వ్యవసాయ సహకార అమ్మకం దారుల సమాఖ్యవారు కొనగలరని కేంద్ర వ్యవసాయమంత్రి హామీ ఇచ్చినట్టు శ్రీ వీరయ్య చెప్పారు.

సమాఖ్య ప్రతినిధులు ఈ ప్రాంతాలను సందర్శించి అయిదు లక్షల రూపాయల విలువగల నాటు పొగాకును కొనుగోలు చేయడానికి నిశ్చయించారని, అయితే ఈ అమ్మకం ఎప్పుడు జరుగుతుందో తెలియదని ఆయన సందేహం వెలిబుచ్చారు.

మిర్చి సమస్య ఎక్కడ గొంగళి అక్కడే వున్నట్టున్నదని శ్రీ వీరయ్య అన్నారు.

ఈ పరిస్థితులలో కేంద్రప్రభుత్వంవారు సత్వర చర్యలకు పూనుకోవలసిందని ఆయన అన్నారు.

మాస్కో, హనోయ్‌ల మధ్య సాంస్కృతిక ఒప్పందం

మాస్కో, జులై 6— సోవియెట్ యూనియన్ ఉత్తర వియత్నాంల మధ్య నిన్న సాంస్కృతిక, శాస్త్రీయ ఒప్పందం జరిగింది.

విద్య, వైద్య కళారంగాలలో పరస్పరం మార్పిడికి ఈఒప్పందంలో అవకాశముంది.

ఢిల్లీ పోలీసులను రెండు గంటలసేపు వేధించిన బాలురు

న్యూఢిల్లీ, జులై 6—మనగుడ్డు దాటుకు పిన్ని రాబోతాని పోలీసు బలగాన్ని మొత్తం నగరం యావత్తు పరుగులెత్తించారు.

ఢిల్లీ శివారులో ఒకచోట వారు ఒక కారుపై దాని యజమాని చూస్తూ వుండగానే దొంగిలించుకొని పోయారు. ఈ విషయం తెలియగానే పోలీసులు 15 వ్యాన్లలో తమ బలగాన్ని పరుగులెత్తించారు.

దాదాపు రెండుగంటల గాలింపు తర్వాత ఆ బాలురను పట్టుకొన్నారు. వారు ధనవంతుల కుటుంబాలకు చెందినవారని భావించబడుతున్నది.

కేంద్ర సర్వీసు ఉద్యోగుల పరీక్షలు

కేంద్ర హోం శాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జులై 6— కేంద్ర సర్వీసులలోని గుమస్తాల ఇతర కేంద్ర సర్వీసులలోని కింది తరగతి ఉద్యోగాలలో ప్రవేశంకలిగే అభ్యర్థులు రాజ్యాంగంలోని 8 వ షెడ్యూలులో తెలియజేసిన ఏ భాషలోనైనా ప్రశ్నా పత్రాలకు సమాధానాలు వ్రాయడానికి అనుమతి ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది.

హోంమంత్రిత్వ శాఖ ప్రతినిధి నేడు ఈ విషయం తెలియజేశారు.

భాషా సమస్యపై పార్లమెంటు ఇటీవల ఆమోదించిన తీర్మానం ప్రకారం అఖిల భారత, ఉన్నత కేంద్ర సర్వీసులకు రాజ్యాంగంలోని అన్నిభాషలను ఉపయోగించవచ్చునని ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఈ సూత్రాన్ని గుమస్తాలకు కేంద్ర సర్వీసులలోని క్రింద తరగతికి పెట్టేపరీక్షలకు కూడా వర్తింపజేయాలని హోంమంత్రిత్వ శాఖ ఉద్దేశించిందని. ఆ పథకాన్ని కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో సంప్రదించిన తదుపరి వీలైనంత త్వరలో అమలులోకి వస్తుందని ఆ ప్రతినిధి చెప్పారు.

3022 అమెరికన్ విమానాల నష్టం

హాంకాంగ్, జులై 6— మొన్న ఉత్తర వియత్నాంలో అమెరికన్ ఎ. 4 జెట్ విమానాన్ని కూల్చి వేయడంతో మొత్తం 3022 విమానాలను హానోయ్ కూల్చి వేయడం జరిగింది.

బ్రిటిష్ పాలకుల విగ్రహాల తొలగింపు కార్యక్రమం పూర్తి

న్యూఢిల్లీ, జులై 6— ఇక్కడ ఇండియా గేట్‌వద్ద 26 అడుగుల ఎత్తుగల బ్రిటిష్ చక్రవర్తి అయిదవజార్జి పాలరాతి విగ్రహాన్ని తొలగించే కార్యక్రమం నిన్నటితో పూర్తి అయింది.

15 మంది కూలీలు నాలుగు రోజుల క్రితం ఈ విగ్రహాన్ని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీన్ని సాయంత్రానికి 700 మణుగుల పాలరాతి బొమ్మ తొలగింపు పని పూర్తి అయింది. ఈ విగ్రహం 57 సంవత్సరాల నాడు ఇక్కడ నెలకొల్పబడింది.

రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలు, మహాత్మా గాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి గారల అంతిమ యాత్రలు వంటి దేశ చరిత్రలో ముఖ్యమైన విషయాలను ఎన్నింటినో వీక్షిస్తూ ఈ విగ్రహం ఇక్కడ సాక్షీభూతంగా నిలిచి వుండేది.

ఈ విగ్రహ పాదం ఇప్పుడు మహాత్మాగాంధి విగ్రహానికి నెలవవుతుంది గాంధీ శతజయంత్యుత్సవాల సందర్భంగా వచ్చే సంవత్సరం మహాత్ముని విగ్రహాన్ని ఈ చోటనే నెలకొల్పాలని భావించబడింది.

కింగ్స్‌వే టిబర ప్రాంతంలో బహిరంగ ప్రవేశం నుంచి తొలగించబడిన బ్రిటిష్ రాజులు, వైస్రాయిల 12 విగ్రహాలలో అయిదవ జార్జి చక్రవర్తి విగ్రహం కట్టకనబడింది.

సైకిళ్ళ దొంగతనం

మద్రాసు కార్పొరేషన్ ఉద్యోగి అరెస్టు

మద్రాసు, జులై 6— కార్పొరేషన్ భవనాలలో సైకిళ్ళ దొంగతనం అరోపణల కారణంగా నిజి కార్పొరేషన్ ఉద్యోగిని ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు.

మలేరియా నిరోధక విభాగంలో ఉద్యోగి అయిన గణేశన్ అను వ్యక్తిని అరెస్టు తర్వాత తన తప్పిదాన్ని అంగీకరించాడని పోలీసులు చెప్పారు.

తాను 17 సైకిళ్ళు దొంగిలించినట్టు కూడా గణేశన్ తెలియజేశాడు. వీటిలో పీడు సైకిళ్ళను మద్రాసులోను, బయట పట్టుకొనడం జరిగింది. గణేశన్‌ను కస్టడీలో వుంచారు.

కొద్ది పెట్టుబడితోటే

హెచ్చులాభాల ఆర్జనకు ఓ గొప్ప అవకాశం!

ఇప్పుడు హిందూస్థాన్ J6
7½ టన్నుల ట్రక్కు
రూ. 10,000 కే మీకు లభిస్తోంది
మిగతా సొమ్ము సుమారు రూ. 1500 చొ॥
29 సులభ వాయిదాల్లో చెల్లించండి

హిందూస్తాన్ J6-యీ రకం వాటిలో ఎక్కువ డబ్బు ఆర్జిస్తుంది. ట్రక్కు డబ్బు ఆర్జిస్తుంటే హాయిగా ఖరీదు చెల్లించండి. కష్టపడక్కరలేదు.

* మీ దగ్గర్లోవున్న హెచ్ యమ్ డీలర్ ద్వారా హిందూస్థాన్ మోటార్స్ కార్పొరేషన్ లిమిటెడ్. తో సంప్రతించండి



* J6లోని విశిష్టత
* ఎక్కువ సరుకు తీసుకెళ్ళొచ్చు
* అంటే అధిక లాభాలు
* ఇదేరకంవాటిలో ఈ ట్రక్కు ధర మాలా తక్కువనేది మాత్రం మరువకండి

హిందూస్థాన్ J6 7½ టన్నుల ట్రక్కులు

* దిగుమతిచేసిన శక్తివంతమైన క్రొత్త బెడ్‌ఫర్డ్ డీసెల్ ఇంజన్ 5420మ. సెం. (330 ఘ.అం.)గావున 112 హా.వ. (SAE)ను ఇవ్వగలదు
* బారీ ముందు ఎక్సిల్ 3728 కి.గ్రా. (8200 పౌ.) మరియు రియర్ ఎక్సిల్ 8182 కి.గ్రా. (18,000 పౌ.)
* గారి ఒత్తిడితో పనిచేసే మరకీతమైన పెర్వో ఎనిమైడ్ బ్రేకులు
* జి.వి.డబ్ల్యు. 11000 కి.గ్రా. (24250 పౌ.) డబ్ల్యు బి. 3.94మీ (155"), 4.24 మీ. (167") మరియు 4.55 మీ. (179")

* అమ్మకానికి ప్రతినిధులు, ఇంజనీర్లు అన్ని రాష్ట్రాలలో వున్నారు

HM హిందూస్థాన్ మోటార్స్ లిమిటెడ్. కలకత్తా

డీలర్లు : మద్రాసు ; ఖిస్‌రాజ్ మోటార్స్ ప్రై. లి., మద్రాసు * స్టేన్సు మోటార్సు (హెడ్ ఇండియా) లి., కోయంబత్తూరు * కాశి అండ్ సేతు, కుంబకోణం * ఎఆర్. ఎ. షెన్‌బాగ నాడార్ అండ్ పి. వి. పి. వాలసుబ్రమణ్యనాడార్, మదురై * యస్. జి. జయరాజ్‌నాడార్ అండ్ సన్సు, మదురై * ఎఆర్. ఎ. షెన్‌బాగనాడార్, అండ్ పి. వి. పి. వాలసుబ్రమణ్య నాడార్ అండ్ కం., పాలయంకోట్టాయి * యస్. జి. జయరాజ్ నాడార్ అండ్ సన్సు, పాలయంకోట్టాయి * ఎఆర్. ఎ. షెన్‌బాగ నాడార్ అండ్ పి. వి. పి. వాలసుబ్రమణ్య నాడార్. సేలం * ఆంధ్రప్రదేశ్ : ఆటో పిన్ లి., సికింద్రాబాద్ * యస్. యమ్. అబ్దుల్ హక్ సాహెబ్ అండ్ బ్రదర్స్, విజయవాడ * శ్రీ కృష్ణా మోటార్ అండ్ ఇంజినీరింగు వర్క్సు, విజయనగరం * కేరళ : మరికార్ (మోటార్స్) లి., తిరువేంద్రం * మైసూర్ : ఇండియా గ్యారేజి, బెంగుళూరు * రావ్ అండ్ రావ్, మెంగుళూరు * పాండిచ్చేరి : ఎమ్. ఓ. హసన్ కె. మరికార్. కారికల్.

సబ్ డీలర్లు : ఆంధ్రప్రదేశ్ : శ్రీనివాస్ ఆటో మొబైల్స్, భీమవరం * సర్వారాయ ఏజన్సీస్, రాజమండ్రి * మైసూర్ : వాసుదేవ ఆటో మొబైల్ ఏజన్సీస్, బళ్ళారి, రాజా సర్వీస్ స్టేషన్, చిక్‌మగలూర్ * ఎ. ఎస్. కామత్, మెర్కార * ప్రకాష్ సర్వీసు, మైసూర్ * విజయ సర్వీస్ స్టేషన్, షిమోగా.

మీ సౌకర్యానికి

22" సైకిలును ఎన్నుకోండి.

మీ సైకిలు మీ ఎత్తుకు తగినట్టు వుండాలి. మీకు మీ సైకిలు చాలా ఎత్తు అయినది అయితే, గందరగోళంలో మీ కాళ్ళు నేలకు తాకనట్టయితే, మీకు సౌలభ్యం లేకపోతే—ప్రమాదాలు జరగడం సులభం. ఇండియాలో చాలా మందికి 22" సైజు సైకిలు వాళ్ళ ఎత్తుకు తగినట్టిది. అట్లాస్ సైకిల్సు సురక్షితమైన, సుఖమైన సుదూర సవారీ. అనేకమైన ఎత్తుల్లో అన్ని అవసరాలకు వసతైనవి.

అట్లాస్

నేటి సర్వోత్తమమైన సైకిలు

ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సోనేపట్ (నియర్ ఢిల్లీ)

జూలై 12 విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

సునందిని పిక్చర్స్

భలే మొనగాడు

దర్శకత్వం: బి. విఠలాచార్య
నిర్మాత: పి. మల్లికార్జునరావు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao.